
www.andhrajyothy.com
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY



20 రాజన్న సిరిసిల్ల
శుక్రవారం | 11-8-2017



కల్తీ నూనె

బ్రాండెడ్ పేర్లతో ఉన్న కవర్లు

కల్తీ మాయం

- బ్రాండెడ్ కంపెనీల పేరుతో కల్తీ ప్యాకెట్లు
- పొడుల తయారీలో భారీ మోసం
- టాస్క్‌ఫోర్స్ దాడుల్లో భీతిగొలిపే వాస్తవాలుఎన్నో
- నిద్రపోతున్న ఆహార తనిఖీ అధికారులు
- పప్పులు, కారం, నెయ్యి, కల్తీకి కాదేదీ అనర్హం

అగ్గిపుల్ల, సబ్బుబిళ్ల, రంపపుపొడి, టీ పొడి, మసాలా పొడులు , వంట నూనె ఇలా.. కాదేదీ కల్తీకి అనర్హం గా మారింది. కల్తీమాయ ప్రస్తుత సమాజాన్ని కమ్మేసింది. బ్రాండెడ్ కవర్లలో కల్తీ సరుకులు కలిపేసి యథేచ్ఛగా విక్రయి స్తున్నారు. జిల్లాలో కల్తీ వ్యాపారం మూడుపు వ్వులు, ఆరుకాయలుగా వర్ధిల్లుతోంది.పోలీస్, టాస్క్‌ఫోర్స్ దాడుల్లో కల్తీ నిల్వలు భారీగా బయటపడుతున్నాయి. ఇటీవలే వేములవాడ, సిరిసిల్లలో భారీ ఎత్తున రూ. 50 లక్షల విలువైన కల్తీ నూనె బయటపడి అందరినీ విస్మయపరిచింది. ప్యాకింగ్ కేంద్రాలు కూడా బయటప డ్డాయి. ఇవన్నీ బ్రాండెడ్ కంపెనీల కవర్లలోనే మార్కెట్‌లోకి వస్తుండడంతో వాటిని కొని ప్రజలు రోగాలు కొనితెచ్చుకుంటున్నారు. పర్యవేక్షించాల్సిన ఆహారవు నియంత్రణ అధికారి పట్టించుకోకపోవడంతో ప్రజల ఆరోగ్యానికి ముప్పు వాటిల్లుతోంది.

◆ ఆంధ్రజ్యోతి, సిరిసిల్ల

9


ప్యాకింగ్‌కు సిద్ధంగా ఉన్న కల్తీ పొడులు


పప్పు నిల్వలు

కేసీఆర్ సింహం కాదు నక్క

- మంత్రి కేటీఆరే పెద్ద టూరిస్టు
- 30 నుంచి నేరెళ్లలో ఆమరణ దీక్ష
- కాంగ్రెస్ నేత వి.హనుమంతరావు

8

◆ వేములవాడ


సమావేశంలో మాట్లాడుతున్న హన్మంతరావు



'నేరెళ్ల' దృశ్యరూపం..

20

సిరిసిల్లలో జరిగిన నేరెళ్ల ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే.. నేరెళ్ల ఘటనలో ఎనిమిది మందిని పోలీసులు చిత్రహింసల పాలు చేసిన వైనంపై యావత్ తెలంగాణ ప్రజానీకం, రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు, మానవహక్కుల సంఘం స్పందిం చింది. ఈ నేపథ్యంలో హైదరాబాద్‌లోని ప్రెస్‌క్లబ్‌లో టీడీపీ ఆధ్వర్యంలో నేరెళ్ల ఘటనపై ఫొటో ప్రదర్శన ఏర్పాటు చేశారు. ప్రదర్శనను టీటీడీపీ అధ్యక్షుడు రమణ, టీడీపీ నేత మోత్కు పల్లి నర్సింహులు, పీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్ కుమార్ రెడ్డి నాయకులు తిలకించారు.

కేసీఆర్ తెలంగాణ ప్రజాహక్కులను కాలరాస్తున్నారు..

- ఎస్సారెస్పీ పునరుజ్జీవ పథకానికి ఇంత ఆర్భాటమా.?
- మరుగుదొడ్లు వంద శాతముంటే ముక్కు నేలకు రాస్తా
- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకట్‌రెడ్డి


సమావేశంలో మాట్లాడుతున్న చాడ వెంకట్‌రెడ్డి

3

నేరెళ్ల బాధితులకు ఎంజీఎం వైద్యుల పరీక్షలు

- హైకోర్టు ఆదేశాల మేరకు నివేదిక రూపకల్పన
- వైద్య పరీక్షల నివేదికను కోర్టుకు సమర్పిస్తాం: వైద్యులు

◆ వేములవాడ

17



గులాబీ శ్రేణుల్లో ఉత్సాహం..

- 300ల బస్సులు, ఇతర వాహనాల్లో పోచంపాడు సభకు తరలింపు

3



నేరెళ్ల ఘటనలో తొలి వేటు..

- సీసీఎస్ ఎస్ఐ రవీందర్ సస్పెన్షన్
- మరికొందరి పోలీసులపై చర్యలు
- హామీని నిలుపుకున్నానని మంత్రి కేటీఆర్ ట్వీట్

◆ ఆంధ్రజ్యోతి, సిరిసిల్ల

7

ప్రభుత్వ డ్రైవర్ల సమస్యలు ఎన్నో..

● గుర్తింపునకు నోచుకోవడం లేదని ఆవేదన

ఉద్యోగ పర్వం

జగిత్యాల టౌన్ : ప్రభుత్వ ఉద్యోగి విధులు నిర్వహించేది 9 గంటలే కాగా తమకు మాత్రం 24 గంటల డ్యూటీ అయిపోయిందని ప్రభుత్వ డ్రైవర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎంత కష్టపడ్డా తమకు సరైన వేత నా లు కానీ, అలవెన్సులు కానీ, కనీసం గు ర్తింపైనా లేదని డ్రైవర్లు వాపోతున్నారు. ప్రభుత్వ డ్రైవర్ల వృత్తి సమ స్యలపై జగిత్యాల జిల్లా రెవెన్యూ ఉద్యోగుల అధ్యక్షుడు ఎండీ వకీల్ పలు విషయాలు వెల్లడించారు. రెవెన్యూ, వ్యవసాయ, మున్సిపల్, వైద్య, ఆరోగ్య శాఖ, సహకార, ఆర్థిక, డీఆర్‌డీఏ, బీసీ, ఎస్సీ, మైనార్టీ కార్పొరేషన్‌లు, రోడ్లు, భవనాల శాఖ, ఎస్సారెస్పీ, నీటి పారుదల, విద్యాశాఖ, ఎక్సైజ్, పంచాయతీ రాజ్ తదితర ప్రభుత్వ శాఖల్లో డ్రైవర్లుగా ఎంతో మంది పని చేస్తు న్నారు. ఎంత సర్వీసు ఉన్నా ప్రభుత్వం తరఫున ప్రోత్సాహకాలు, ప్రత్యేక అలవెన్సులు, అదనపు ఇంక్రిమెంట్లు ఇవ్వకపోగాతమను గుర్తించే ఏ కార్యక్రమం ఇప్పటి వరకు ప్రభుత్వాలు చేపట్టలేదనిఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

వేతనాలు, అలవెన్సులూ తక్కువే..

వేతనాల విషయంలో ఇతర ప్రభుత్వ ఉద్యోగులతో పోల్చినపుడు డ్రైవర్లకు చాలా తక్కువ. 9వ పీఆర్‌సీలో వీరికి ఎలాంటి మేలు జరుగలేదు. వీరు రూ.10,300 మూల వేతనం కోరితే పీఆర్‌సీ రూ. 8440 మాత్రమే సిఫార్సు చేసింది. స్పెషల్ అలవెన్సు రూ.650 కోరితే రూ.350 మాత్రమే ఇచ్చింది. త్వరలో ప్రకటించనున్న పదో పీఆర్‌సీలోనైనా వీరికి రూ.11,200 బేసిక్‌పేగా ప్రారంభిస్తూ వీటితో పాటు స్పెషల్ అలవెన్సులు రెట్టింపు ఇవ్వాలి. ప్రమాదంలో మరణిస్తే కేవలం రూ.లక్ష ఎక్స్‌గ్రేషియా మాత్రమే చెల్లిస్తున్నారు. దీన్ని రూ. 10 లక్షలకు పెంచాలి. తీవ్రంగా గాయపడితే రూ.5 లక్షలు ఇవ్వాలి. ప్రభుత్వ డ్రైవర్లందరికీ ఏడాదికి రూ.6000 యూనిఫాం అలవెన్సు ఇవ్వాలి. స్పెషల్ టీఏ ప్రస్తుతం నెలకు రూ.275 జీఓ ఎంఎస్ నెం. 279 తేది : 15-10-2005 ప్రకారం ఇస్తున్నారు. గత పీఆర్‌సీ ఇంకా 50 శాతం పెంచాలని సిఫార్సు చేసినా కేవలం రూ.50 మాత్రమే పెంచారు. కనుక ఈ పదో పీఆర్‌సీలో కనీసం రూ.1000 ఇవ్వాలి. కార్పొరేషన్లలో పని చేసే డ్రైవర్లకు మోటార్ సైకిల్ పెట్రోల్ అలవెన్సు రూ.750 నుంచి రూ.1500 పెంచాలి. సెలవు రోజుల్లో డ్యూటీకి హాజరైన డ్రైవర్లకు ప్రస్తుతంఇస్తున్న రెమ్యూనరేషన్ రూ. 50 నుంచి రూ.100 వరకు పెంచాలి. ప్రైవేటీ కరణ విధానాల్లో భాగంగా ప్రభుత్వ వాహన డ్రైవర్ల రిక్రూట్ మెంట్లలో నిర్లక్ష్యం వహిస్తుండటంతో డ్రైవర్ల నియామకాలులేక ఉన్న డ్రైవర్లకు పని భారం అధికమై సతమత మవుతున్నారు.మండల కేంద్రాల్లో ప్రభుత్వ శాఖల అధికారులకు వెహికిల్ అలవెన్సులు మంజూరు చేస్తుండటంతో వారు ప్రైవేట్‌గా వాహనాలను టాక్సీకి తీసుకుంటూ పనులు వెళ్లదీసుకుంటున్నారు. ప్రైవేట్ వాహనాల డ్రైవర్లకు నెలకు రూ.12 వేల నుంచి రూ.18 వేలు చెల్లిస్తున్న ప్రభుత్వం ప్రభుత్వ సర్వీసుల్లోకి కొత్తగా డ్రైవర్ల నియామకాలను మాత్రం చేపట్టడం లేదు.

ప్రైవేటీకరణ విధానానికి స్వస్తి చెప్పాలి

● జగిత్యాల జిల్లా రెవెన్యూ ఉద్యోగుల అధ్యక్షుడు ఎండీ వకీల్



ప్రభుత్వ డ్రైవర్ల బతుకులపై దృష్టి సారించి వేతనాలు, అలవెన్సులు మెరుగుపరచడంతో పాటు ప్రైవేటీకరణ విధానానికి స్వస్తి చెప్పాలి. అన్ని జిల్లా, మండల కేంద్రాల్లోని కార్యాల యాల్లో డ్రైవర్ల నియామకాలు చేపట్టి పని భారం తగ్గించాలి. డ్రైవింగ్ కాకుండా ఇతర పనులు చూస్తున్న ప్రభుత్వ డ్రైవర్లకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలి. సమస్యలు పరిష్కరించాలి.



మన నగరం నుంచి

సందర్భం
నేడు పైడి జయరాజ్ వర్ధంతి

మహానటుడిగా..

● కరీంనగర్‌లో పుట్టి.. హిందీ చిత్రసీమలో అడుగిడి..

● నటుడిగా, దర్శకుడిగా రాణించిన జయరాజ్..

కరీంనగర్‌లో పుట్టి... సినిమాలపై మోజుతో ముంబైకి వెళ్లి.. మూకీ సినిమాలతో తన ప్రస్థానాన్ని ప్రారంభించి 167 సినిమాల్లో కథానాయకుడిగా, క్యారెక్టర్ ఆర్టిస్టుగా నటించారు పైడి జయరాజ్.. పలు సినిమాలకు నిర్మాతగా, దర్శకుడిగా వ్యవహరించారు.. ఆయన సేవలను గుర్తించిన కేంద్ర ప్రభుత్వం 1980లో దాదాసాహెబ్ ఫాల్కే అవార్డుతో సత్కరించింది.. మనం మరిచిపోయిన మహానటుడి గురించి ప్రత్యేక కథనం ఆయన వర్ధంతి సందర్భంగా..

కరీంనగర్ కల్చరల్: భారతీయ సినిమా రంగానికి తెలంగాణ నుంచి అందులో కరీంనగర్ జిల్లా నుంచి వెళ్ళిన ఆణిముత్యం లాంటి నటుడు పైడి జయరాజ్. సెప్టెంబర్ 28, 1909లో కరీంనగర్‌లో జన్మించిన జయరాజ్ హైదరాబాద్ నిజాం కళాశాలలో చదివి సినిమాలపై మోజుతో 1928లో ముంబాయి చేరుకున్నారు. 2000 సంవత్సరం ఆగస్టు 11న ఆయన మరణించారు. శుక్రవారం జయరాజ్ వర్ధంతి సందర్భంగా జయరాజ్ చరిత్ర, ఆయనతో గల అనుభూతుల్ని సినీ విమర్శకుడు, కేంద్ర సెన్సార్ బోర్డు మెంబర్ వారాల ఆనంద్ ఆంధ్రజ్యోతితో ఇలా పంచుకున్నారు.

● మూకీ సినిమాల నుంచి నట ప్రస్థానం..

1928లో జయరాజ్ బాంబే వెళ్ళి మూకీ సినిమాల్లో హీరోగా నటించి జీవితాంతం హిందీ సినిమా రంగం భూమికగా ఎదిగి దేశ వ్యాప్తంగా పేరు గడించారు. 70 ఏళ్ళ పాటు సినిమా రంగంలో వెలుగొందిన గొప్ప నటుడు. 1931లో అలంఆరాతో భారతీయ సినిమా రంగం మాటలు నేర్వక ముందే మూకీ యుగంలోనూ సినిమాల్లో తనదైన ముద్ర వేసుకున్నారు. అత్యంత ప్రతిష్టాత్మక దాదాసాహెబ్ ఫాల్కే అవార్డును 1980లోనే అందుకొని టవరింగ్ పర్సనాలిటీగా నిలిచారు. దర్శకుడిగా, నిర్మాతగా కూడా ఆయన చెరగని ముద్ర వేశారు.



● 167 చిత్రాల్లో నటుడిగా....

జయరాజ్ 11 మూకీ, 156 టాకీ సినిమాల్లో హీరోగా అనేక సినిమాల్లో క్యారెక్టర్ ఆర్టిస్టుగా నటించారు. దర్శకుడిగా 1945లో ప్రతిమ, 1951లో సాగర్, 1959లో రాజ్‌ఘర్ సినిమాలకు దర్శకత్వం వహించారు. నిర్మాతగా పీజే ఫిల్మ్ యూనిట్ బానర్ మీద నర్గీస్ కథా నాయికగా సాగర్ సినిమాను నిర్మించారు. హిందీ, ఉర్దూ, గుజరాతీ, మరాఠీ భాషల్లో నటించిన జైరాజ్ 1990లో ఖూన్‌భరీమాంగ్ టీవీ సీరియల్‌లో కూడా నటించారు. తెలుగులో సుప్రసిద్ధ నటుడు చిత్తూరు నాగయ్యతో కలిసి ఒక సినిమాను నిర్మించాలనుకున్నా ఆయన మరణంతో ఆ ప్రాజెక్టు చేయలేక పోయారు. 1975లో తెలుగు వాళ్ళలో బీఎన్ రెడ్డికి ఫాల్కే అవార్డు రాగా 1980లో ఆ అవార్డు అందుకున్న తెలంగాణ చెందిన తొలి వ్యక్తి జయరాజ్. అర్థవంతమైన సినిమాలను ప్రదర్శిస్తూ ఉత్తమ సినిమాలను ప్రజల వద్దకు తీసుకవచ్చే కృషిలో ఉన్న కరీంనగర్ ఫిల్మ్ సొసైటీ తొలిసారి పైడి జయరాజ్ గురించి రాష్ట్ర స్థాయిలో వ్యాసాలు రాసి, టీవీల్లో చెప్పి రేడియో ప్రసంగాలు చేసి ఆయన గొప్పదనాన్ని ప్రజానీకం ముందు‌కు తెచ్చింది. తెలంగాణ ఏర్పడ్డ తర్వాత కూడా జయరాజ్‌కు ప్రతిభను గుర్తించలేదు.. పైడి జయరాజ్ పేరిట జాతీయ స్థాయిలో ఒక సినిమా అవార్డును ప్రభుత్వం నెలకొల్పాలి. ఆయన పేరిట స్మారక మందిరం ఏర్పాటు చేయాలి.



వారాల ఆనంద్

జయరాజ్ స్మారక కళామందిరం ఏర్పాటు చేయాలి...

● పొన్నం రవిచంద్ర, కఫిసొ కార్యదర్శి



తెలంగాణ కీర్తిని దశ దిశలా చాటిన పైడి జయరాజ్ స్మారక కళా మందిరాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేయాలి. కరీంనగర్ ఫిలిం సొసైటీ కూడా ఆయన చరిత్రను, సినిమాలను ప్రజల వద్దకు తీసుకెళ్లే ప్రయత్నం చేస్తోంది. ఆయన పేరుపై ఓ జాతీయ అవార్డు నెలకొల్పి అర్హులైన వారికి అందించాలి. మనమంతా గౌరవించదగ్గ గర్వించదగ్గ వ్యక్తి జయరాజ్.

ధర్మపురి ఆలయ సమాచారం

ధర్మపురి శ్రీలక్ష్మీ నృసింహస్వామి ఆలయంలో వసతి సౌకర్యాలు

ధర్మశాలలు (కాటేజీలు): (24గంటలకు)

1) ఎ/సి గదులు (బస్టాండ్ వద్ద)	రూ.750
2) నాన్ ఎ/సి గదులు (బస్టాండ్ వద్ద)	రూ. 400
3) ఎ/సి సూట్స్ (దేవాలయం వెనుక)	రూ. 750
4) టి.టి.డి వసతి గదులు	రూ. 150
5) ఎస్.ఆర్.ఆర్. ధర్మశాల వసతి గదులు	రూ. 150

హరిత హోటల్ (టూరిజం):

1) ఎ/సి గదులు	రూ. 1,050
2) నాన్ ఎ/సి గదులు	రూ 600

ఫోన్ నెంబర్లు:

శ్రీలక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం	08724-273227
శ్రీలక్ష్మీ నరసింహ స్వామి సదన్	08724-273888
టీటీడీ ధర్మశాల	08724- 273253



దేవస్థానం కార్యనిర్వాహణాధికారి	: 9491000706
హరిత హోటల్ యూనిట్	: 8499830816

మఠం: ధర్మపురి శ్రీ మఠం

ధర్మపురికి చేరుకునే రోడ్డు మార్గాలు:

ఆదిలాబాద్ జిల్లా నుంచి రాయపట్నం ఎన్‌హెచ్ 63 మీదుగా, కరీంనగర్ నుంచి రాయపట్నం హైవే మీదుగా, నిజామాబాద్ నుంచి జగిత్యాలమీదుగా ఎన్‌హెచ్ 63పైన ధర్మపురి క్షేత్రానికి చేరుకోవచ్చు.

- ధర్మపురి

దసరా సెలవుల్లో పదోన్నతులు, బదిలీలు చేపట్టాలి

● పాతూరి రాజిరెడ్డి, పీఆర్టీయూ తెలంగాణ, జగిత్యాల జిల్లా అధ్యక్షుడు

వెల్గటూర్: రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఏకీకృత సర్వీస్ నిబంధనలు రూపకల్పన చేసి రాబోయే దసరా సెలవుల్లో ఉపాధ్యాయులకు పదోన్నతులు, బదిలీలు చేపట్టాలి. సుమారు 20 వేల మంది ఉపాధ్యాయులకు పదోన్నతులు లభిస్తాయి. పర్యవేక్షణ పెరిగి ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం అవుతాయి. అర్హత గల స్కూల్ అసిస్టెంట్‌లకు 40 శాతం కోటా మేరకు జీవో నంబర్ 302ను పునరుద్ధరించి జూనియర్ లెక్చరర్లుగా పదోన్నతి కల్పించేలా చట్టం చేయాలి. విద్యార్థుల నమోదు ప్రాతిపదికన ప్రతి మండలంలోని ప్రాథమిక, ఉన్నత పాఠశాలలను సెమీ రెసిడెన్షియల్ పాఠశాలలుగా అప్‌గ్రేడ్ చేయాలి. ప్రతి ప్రాథమిక పాఠశాలకు ఎల్‌ఎఫ్‌ఎల్ హెచ్‌ఎంతో పాటు తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉండేలా నిబంధనలు రూపొందించాలి.



ఉద్యోగి వాయిస్

నులిపురుగుల నివారణతో పిల్లలను ఆరోగ్యవంతులను చేద్దాం...

- జిల్లాలో 1,25,688 మందికి మాత్రల పంపిణీ లక్ష్యం
- కలెక్టర్ కృష్ణభాస్కర్
- నులిపురుగుల నివారణ మాత్రల పంపిణీ ప్రారంభం



మాట్లాడుతున్న కృష్ణభాస్కర్

ఆంధ్రజ్యోతి, సిరిసిల్ల : నులిపురుగుల నివారణతో పిల్లలను ఆరోగ్యవంతులుగా చేసే లక్ష్యంలో అందరూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ కృష్ణభాస్కర్ అన్నారు. గురువారం జిల్లాలో జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమాన్ని ప్రారంభించారు. పిల్లల్లో మాత్రలను వేసుకునే భయం పోగొట్టడానికి తను మాత్రలను మింగారు. జిల్లాలోని వివిధ ప్రభుత్వ, అంగన్‌వాడీ కేంద్రాల్లో మాత్రల పంపిణీని చేపట్టారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పిల్లలో పోషకాహార లోపం, రక్తహీనత తగ్గించడం, శారీరక ఎదుగుదలకు అటంకంగా మారే నులిపురుగులను నిర్మూలించడానికి జాతీయ స్థాయిలో కార్యక్రమాలు చేపడుతున్నారని సంవత్సరం నుంచి 19 సంవత్సరాల లోపు వారందరూ అల్బెండాజోల్ మాత్రలు వేసుకోవాలని అన్నారు. జిల్లాలో లక్ష 25 వేల 688 మంది ఉన్నట్లుగా గుర్తించామని ఇందులో ఐసీడీఎస్ పరిధిలో 35,458 మంది చిన్నారులు ఉన్నారని తెలిపారు. పిల్లలు మట్టిలో ఆడుకొని వచ్చి అదే చేతితో తినుబండారాలు తినకుండా తల్లిదండ్రులు వారిలో అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రమేష్, నోడల్ అధికారి డాక్టర్ చంద్రశేఖర్, ఇమ్యూనైజేషన్ అధికారులు డాక్టర్ అరుణ, డాక్టర్ సుమన్‌మోహన్, డీఈవో రాధాకిషన్, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, డీపీఆర్వో మామిండ్ల ధశరథం, తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ తెలంగాణ ప్రజల హక్కులను కాలరాస్తున్నారు..

● జిల్లాలో వంద శాతం మరుగుదొడ్లు ఉంటే ముక్కు నేలకు రాస్తా ● సీపీఐ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకట్‌రెడ్డి



మాట్లాడుతున్న చాడ వెంకట్‌రెడ్డి

ఆంధ్రజ్యోతి, సిరిసిల్ల : తెలంగాణ ప్రయోజనాలను తాకట్టు పెట్టే పనులు ముఖ్యమంత్రి కేసీఆర్ చేస్తున్నాడని తెలంగాణ ప్రజల హక్కులను కాలరాస్తున్నారని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకట్‌రెడ్డి అన్నారు. గురువారం సిరిసిల్ల సీపీఐ కార్మిక భవనంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ తెలంగాణ సాధన కోసం బడుగు బలహీన వర్గాల వారందరూ కలిసి పని చేశారని కానీ కేసీఆర్ సర్వం తానేనని, నేను లేకుండా తెలంగాణ లేదు అన్నట్లుగా వ్యవహరిస్తున్నారని అన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 70 ఏళ్లు గడిచిందని రాజ్యాంగంలో పొందపరిచిన హక్కులు అమలు కావడంలేదని, బీజేపీ ఎన్‌డీఏ అధికారంలోకి వచ్చిన తర్వాత లౌకిక వ్యవస్థకు ప్రమాదం వచ్చిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు ప్రజావ్యతిరేకంగా ఉన్నాయని పెద్ద నోట్ల రద్దు తర్వాత పైస నల్లధనం కూడా వెలుగులోకి తేలేదని అన్నారు.బర్రెలు, గేదేలు అమ్ముకోవాలన్నా అనుమతులు తీసుకోవాలని జీవో తెస్తే సుప్రీం కోర్టు జోక్యం చేసుకొని స్టే ఇచ్చిందని అన్నారు. పాలకుల మూలంగా కోర్టులను ఆశ్రయించే దుస్థితి ఏర్పడిందని, సామాన్యులు కోర్టుకు వెళ్లలేని పరిస్థితి ఉందని అన్నారు. ఒకే దేశం, ఒకే పన్ను పేరుతో జీఎస్టీ తెచ్చిన దేశం, రాష్ట్రం రెండు పన్నులు పడుతున్నాయని అన్నారు. పెద్ద నోట్ల రద్దు అన్నప్పుడు కేసీఆర్ ఎగిరి గంతులు వేసి మద్దతు ఇచ్చాడని, జీఎస్టీకి మద్దతు ఇచ్చి తలపట్టుకున్నాడని అన్నారు. నీటి ప్రాజెక్టులపై 18 శాతం జీఎస్టీ భారం పడుతుందని దీని వల్ల 36వేల కోట్ల పన్నులు కట్టాల్సి ఉంటుందని అన్నారు.

రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో మద్దతు ఇచ్చి బీజేపీ, టీఆర్ఎస్ చట్టాపట్టాలు వేసుకొని తిరిగారని ఇప్పుడు న్యాయపోరాటం చేస్తామని అంటున్నారని తెలిపారు. పోలీసులకు కేసీఆర్ మాట అంటే వేదంగా మారిందని ధర్నా చౌక్ తొలగించడం వల్ల కేసీఆర్‌కు కిరీటం పెరిగిందా అని ప్రశ్నించారు. ఇప్పుడు ధర్నాలు ప్రగతి భవన్ ముందుకు చేరుకున్నాయని అన్నారు. చట్టాలు ఉల్లంఘిస్తే న్యాయస్థానాలకు వెళ్తున్నామని అన్నారు. కమ్యూనిస్టులకు కాలం చెల్లిందని అంటూనే కమ్యూనిస్టులు చేపట్టిన భూ సంస్కరణలను అధ్యయనం చేస్తున్నారని కేరళలో స్థానిక సంస్థలకు ఇచ్చిన హక్కులు ఇతర వాటిని పరిశీలిస్తున్నారని అన్నారు. క్షేత్ర స్థాయిలో ఆగస్టు 16 నుంచి సెప్టెంబర్ 30 వరకు సమస్యలు అధ్యయనం చేస్తామని అన్నారు. అక్టోబర్ 5 నుంచి డిసెంబర్ 5 వరకు సామాజిక న్యాయం కోసం ప్రజల్లో చైతన్యం తీసుకవస్తామని అన్నారు.

శ్రీరాంసాగర్ పునరుజ్జీవానికి ఆర్భాటమా..

శ్రీరాంసాగర్ పునరుజ్జీవం పథకం మంచిదే అయినా ఇంత ఆర్భాటం అవసరమా అని చాడ ప్రశ్నించారు. వెయ్యి కోట్లతో చేపట్టే ఈ పథకానికి 5 లక్షల మందితో బహిరంగ సభతో అట్టహాసం చేస్తున్నారని అన్నారు. ఇదేం కొత్త ప్రాజెక్టులు కావని కాళేశ్వరం నుంచి మూడు లిఫ్టులు పెట్టి వరద కాలువ నుంచి నీళ్లు నింపడమేనని అన్నారు. నీళ్లు నింపడం మంచిదే అయినా అట్టహాసాలు అవసరం లేదని అన్నారు. ప్రజలను అట్టహాసాలతో నమ్మించే ప్రయత్నం తప్ప ప్రజలకు మేలు చేసే ఆలోచనలు లేవని అన్నారు. డబ్బు వృధాగా ఖర్చు పెట్టడం ప్రచారానికి ఎంత ఖర్చు పెడుతున్నారో లెక్కలు చెప్పాలని అన్నారు.

వంద శాతం మరుగుదొడ్లు ఉంటే ముక్కు నేలకు రాస్తా..

రాజన్న సిరిసిల్ల జిల్లాలో వంద శాతం వ్యక్తిగత మరుగుదొడ్లు అయినట్లుగా ఉంటే తాను ముక్కు నేలకు రాస్తానని చాడ సవాల్ విసిరారు. కేటీఆర్ ప్రపంచమంతా తిరిగినా మాకు అభ్యంతరం లేదని, ఇక్కడ ప్రజల అవస్థలు పట్టించుకోవాలని అన్నారు. పేదలు గుడిసెల్లో జీవనం సాగిస్తున్నారని అన్నారు. వారికి వ్యక్తిగత మరుగుదొడ్లు ఎక్కడ నిర్మించుకుంటారని అన్నారు. గుడిసెల్లో ఉన్న వారికి డబుల్‌బెడ్ రూం ఇళ్లలో మొదటి ప్రాధాన్యం ఇవ్వాలని అన్నారు. ఈ సమావేశంలో సీపీఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు సామల మల్లేశం, సీపీఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు, బీడీ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బూర శ్రీనివాస్, పోలు కోమురయ్య, తదితరులు పాల్గొన్నారు.

టీఆర్ఎస్ నేతల బెదిరింపులకు భయపడం

● బీజేపీ జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ



మాట్లాడుతున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ

గంభీరావుపేట (సిరిసిల్ల రూరల్) : టీఆర్ఎస్ నేతలు బెదిరింపులకు పాల్పడుతున్నారని, అలాంటి బెదిరింపులకు భయపడే స్థితిలో బీజేపీ నేతలు లేరని బీజేపీ జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ అన్నారు. గంభీరావుపేట మండల కేంద్రంలో గురువారం మండల కార్యకర్తల సమావేశం జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ మాట్లాడుతూ నేరెళ్ల బాధితుల ఘటనను బీజేపీ పార్టీ వెలుగులోకి తీసుకవచ్చి రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేపట్టడం జరిగిందని అన్నారు. బీజేపీ బాధితుల పక్షాన అండగా నిలవడం చూసిన అధికార పార్టీ నాయకులు బీజేపీ నాయకులను బెదిరింపులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. మంత్రి కేటీఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్న సిరిసిల్ల జిల్లాలో పోలీసుల రాజ్యం కొనసాగుతుందని మంత్రి అండతోనే జిల్లా ఎస్పీ నేరెళ్ల బాధితులను తీవ్ర చిత్రహింసలకు గురి చేశారని నెల రోజులుగా ఆసుపత్రుల్లో చికిత్సలు పొందుతుండగా నెల రోజులుగా మంత్రికి నేరెళ్ల బాధితులు గుర్తుకు రావడంతో గుట్టుచప్పుడు కాకుండా వేములవాడకు వచ్చి పరామర్శించి వెళ్లిపోయాడని అన్నారు. 2019 ఎన్నికల్లో సిరిసిల్ల నియోజకవర్గంలో బీజేపీ జెండాను ఎగరవేసేందుకు పార్టీని గ్రామగ్రామానా బలోపేతం చేస్తున్నామని కార్యకర్తలు సైనికుల్లా పని చేసి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకవెళ్లడంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రేగుల మల్లిఖార్జున్, మండల అధ్యక్షుడు దేవసాని కృష్ణ, రవిగౌడ్, రాజు గౌడ్, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

గులాబీ శ్రేణుల్లో ఉత్సాహం..

● 300ల బస్సులు, ఇతర వాహనాల్లో పోచంపాడ్ సభకు తరలింపు

ఆంధ్రజ్యోతి, సిరిసిల్ల : శ్రీరాంసాగర్‌కు పునరుజ్జీవం తెచ్చే పథకం ప్రారంభోత్సవానికి జన ప్రవాహంలాగా గులాబీ శ్రేణులు ఎంతో ఉత్సాహంగా రాజన్న సిరిసిల్ల నుంచి తరలివెళ్లారు. ఉత్తర తెలంగాణ జిల్లాకు ప్రధాన సాగునీటి వనరులుగా ఉన్న శ్రీరాంసాగర్ పోచంపాడు వద్ద నిర్వహించిన బహిరంగ సభకు గురువారం జిల్లా నుంచి 300ల బస్సులతో పాటు ఇతర వాహనాల్లో దాదాపు 20 వేల మంది తరలివెళ్లారు. జిల్లా కేంద్రం నుంచి స్వశక్తి సంఘాల మహిళలు, గ్రామీణా ప్రాంతాల నుంచి రైతులు వెళ్లారు. బస్సులు, వ్యాన్‌లకు టీఆర్ఎస్‌కు చెందిన నాయకులు ప్రతి వాహనానికి ఇద్దరు చొప్పున ఇన్‌చార్జిలుగా ఉన్నారు. ఎలాంటి ప్రమాదాలు జరుగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. జిల్లాల నుంచి వెళ్లే వారికి పెర్కిట్ వద్ద భోజన సౌకర్యాన్ని కల్పించారు. టీఆర్ఎస్ నాయకులు జన సమీకరణలో విజయవంతం కావడంతో హర్షం వ్యక్తం చేశారు. జిల్లా నుంచి ముఖ్యమైన నాయకులందరూ పోచంపాడు బాటనే పట్టారు. జిల్లా లోని సిరిసిల్ల, వేములవాడ, బోయిన్‌పల్లి, ఇల్లంతకుంట, ముస్తాబాద్, గంభీరావుపేట, చందుర్తి, రుద్రంగి, కోనరావుపేట, వీర్నపల్లి, ఎల్లారెడ్డిపేట, తంగళ్లపల్లి మండలా నుంచి బస్సుల్లో తరలివెళ్లారు. సిరిసిల్ల పట్టణం నుంచి వెళ్లే బస్సులను ముస్సిపల్ చైర్‌పర్సన్ సామల పావని, మార్కెట్ కమిటీ చైర్మన్ జిందం చక్రపాణి, మాజీ సెస్ వైస్ చైర్మన్ గూడూరి ప్రవీణ్‌లు ప్రారంభించారు.



సభకు వెళ్తున్న బస్సులను ప్రారంభిస్తున్న చైర్‌పర్సన్ పావని

ఆంధ్రజ్యోతి
సిరిసిల్ల

'ఖాతాదారులు ఆధార్‌కార్డును అణుసంధానం చేసుకోవాలి'

ఇల్లంతకుంట : బ్యాంక్ ఖాతాదారులు తప్పని సరిగా ఆధార్‌కార్డును తప్పనిసరిగా అణుసంధానం చేసుకోవాలని సీఆర్‌డీ టీసీఎస్ నరేష్ పేర్కొన్నారు. మండలంలోని గాలిపెల్లి గ్రామంలో గురువారం ఉపాధిహామీ కూలీలకు అవగాహన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ ఉపాధిహామీ కూలీలకు ఆన్‌లైన్ ద్వారా చెల్లింపులు జరుగుతాయన్నారు. కూలీలు తప్పనిసరిగా బ్యాంక్ ఖాతాలు కలిగిఉండాలన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీడీవో సంధ్యారాణి, ఏపీఓ సబిత, కార్యదర్శి సందీప్, మాధవి, అరుణ్‌కుమార్‌లతో పాటు ఉపాధిహామీ కూలీలు పాల్గొన్నారు.

'విశ్వబ్రాహ్మణుల సంక్షేమం కోసం రూ. 500 కోట్లు కేటాయించాలి'

సిరిసిల్ల టౌన్: తెలంగాణ రాష్ట్రంలోని విశ్వబ్రాహ్మణుల ప్రభుత్వం సంక్షేమం కోసం రూ 500 కోట్లు కేటాయించాలని విశ్వ బ్రాహ్మణ సమాఖ్య కన్వీనర్ చంద్రగిరి గోపాల్ అన్నారు. గురువారం సిరిసిల్ల పట్టణం మార్కండేయ దేవాలయంలో విశ్వబ్రాహ్మణ సమాఖ్య జిల్లాలోని వివిధ మండలాల అధ్యక్ష, కార్యదర్శులతో సమావేశం జరిగింది. అనంతరం జిల్లా కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా తిప్పవరపు రవీందర్, ప్రధాన కార్యదర్శిగా చందనం రఘుపతి, ఉపాధ్యక్షులుగా తిప్పారం శ్రీనివాస్, దుంపేట జనార్ధన్, కోశాధికారిగా చిలుముల వెంకటస్వామి, సంయుక్త కార్యదర్శులుగా రాజూరి రవీందర్, చొప్పదండి లక్ష్మణ్, ప్రచార కార్యదర్శులుగా పాలేజీ జగదీశ్వర్, సంకోజు సత్తయ్య, గుగులకొండ శ్రీధర్, కస్తూరి అశోక్, సభ్యులుగా భాస్కర్, ప్రభాకర్, రమేష్, జలేందర్‌లను ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా చందనం రాజమౌళి, గౌరవ సలహాదారులుగా బూరుగుపల్లి శ్రీనివాస్, స్తంభంపల్లి రాంచందర్‌లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా గోపాల్ మాట్లాడుతూ రాష్ట్రంలోని వివిధ కులాలకు కేటాయించిన విధంగా సంక్షేమ పథకాలను జనాభా ప్రాతిపాదికన విశ్వబ్రాహ్మణుల సంక్షేమం కోసం రూ. 500 కోట్లు కేటాయించాలని కోరారు. విశ్వబ్రాహ్మణులకు ప్రత్యేక కార్పొరేషన్, 50 సంవత్సరాలు నిండిన విశ్వబ్రాహ్మణులకు రూ 2వేలు మంజూరు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని 13 మండలాల సంఘం సభ్యులు పాల్గొన్నారు.

యూఎస్‌పీఏసీ శాంతియుత ర్యాలీ..

ముస్తాబాద్ : సామాజిక భద్రతకు గొడ్డలిపెట్టులా ఉన్న సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి ఓపీఎస్ విధానాన్ని పునరుద్ధరించి లక్షలాది మంది ఉద్యోగుల జీవితాల్లో వెలుగులు నింపాలని ముస్తాబాద్ మండల ఉపాధ్యాయ సంఘాల పోరాట సమితి గురువారం డిమాండ్ చేసింది. మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయం వరకు శాంతియుత ర్యాలీతీశారు. సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని కొన్ని సంవత్సారాలుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై పోరాడుతున్నా పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కనీసం 2004లో నియామకమైన ఉద్యోగులకు పూర్తి భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా శాంతియుత ర్యాలీ తీసి తహసీల్దార్‌కు వినతిపత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల నాయకులు స్టాలిన్, భూపాల్‌రెడ్డి, భాస్కర్, హన్మంతరెడ్డి, శ్రీనివాస్, నర్సింలు, సంపత్, బాబు, విశ్వనాథ్, సదానందం మధుసుధన్, మధు, స్రవంతి, సుధాకర్‌రెడ్డి, తిరుపతి, పద్మ , లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

స్ఫూర్తి యాత్ర వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

సిరిసిల్ల టౌన్ : టీజేఏసీ రాష్ట్ర ఛైర్మన్ ప్రొఫెసర్ కోదండరాం చేపట్టిన అమరవీరుల స్ఫూర్తి యాత్రలు ప్రజలలో స్ఫూర్తిని నింపుతున్నాయని టీజేఏసీ జిల్లా కన్వీనర్ బియ్యాంకార్ శ్రీనివాస్ అన్నారు. గురువారం సిరిసిల్లలో టీజేఏసీ ముఖ్యనాయకుల సమావేశంలో 4వ విడత అమరవీరుల స్ఫూర్తి యాత్ర వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ టీజేఏసీ రాష్ట్ర ఛైర్మన్ ఫ్రొపెసర్ కోదండరాం ఆధ్వర్యంలో శుక్రవారం, శనివారం రెండు రోజుల పాటు కామారెడ్డి, నిజామాబాద్ జిల్లాలో అమరవీరుల స్ఫూర్తి యాత్రను ప్రారంభిస్తున్నారని అన్నారు. స్ఫూర్తి యాత్రలో ప్రజలు, విద్యార్థులు, ఉద్యోగులు, ప్రజా సంఘాల నాయకులు, రైతులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీజేఏసీ జిల్లా కో ఆర్డినేటర్ కోడం సురేష్, టీజేఏసీ కో కన్వీనర్ గజభీంకార్ మల్లాజి, టీవీవీ జిల్లా ఛైర్మన్ వేముల సత్యనారాయణ, నాయకులు సతీష్, దాసరి లక్ష్మినారాయణ, చొప్పదండి విజయ్, కుసుమ గణేష్‌లు పాల్గొన్నారు.

రెడ్డి సామాజిక వర్గానికి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

సిరిసిల్ల టౌన్ : రెడ్డి సామాజిక వర్గంలో కూడా పేదవాళ్లు ఉన్నారని రెడ్డి కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసి ప్రభుత్వం అండగా నిలవాలని రాజన్న సిరిసిల్ల జిల్లా రెడ్డి సంఘం అధ్యక్షుడు కనమేని చక్రధర్‌రెడ్డి అన్నారు. గురువారం సిరిసిల్ల పట్టణం సిద్ధార్థనగర్‌లో రెడ్డి సంఘం జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా చక్రధర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం పేద రెడ్డిలకు సంక్షేమ పథకాలు అమలు చేయాలని తక్షణమే వంద కోట్లతో ప్రత్యేక కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర బాధ్యుడు సంది తిరుపతిరెడ్డి, ఉత్తర తెలంగాణ కన్వీనర్ రాఘవరెడ్డి, సమన్వయకర్త పాతూరి మహేందర్‌రెడ్డి, మద్దూరి రాంరెడ్డి, ఉమ్మెత్తుల రాంరెడ్డి, వెలమల రాంరెడ్డి, ఎడమల ప్రభాకర్‌రెడ్డి, అంజిరెడ్డి, శంకర్‌రెడ్డి, రాజనర్సింహారెడ్డి, రాఘవరెడ్డి, మోహన్‌రెడ్డి, వెంకటరెడ్డి, మహేశ్వర్‌రెడ్డి, బాల్‌రెడ్డి, జిల్లాలోని 13 మండలాలకు చెందిన సంఘం అధ్యక్ష , కార్యదర్శులు పాల్గొన్నారు

ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు భారతి ఫౌండేషన్ చేయూత

● డీఈవో రాధాకిషన్

ఎల్లారెడ్డిపేట: ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల అభ్యున్నతికి భారతి ఫౌండేషన్ ఏంతగానో కృషిచేస్తోందని డీఈవో రాధాకిషన్ అన్నారు. గురువారం ఎల్లారెడ్డిపేట మండల పరిషత్ కార్యాలయంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు స్పెల్‌బీ పోటీలు నిర్వహించారు. ఆంగ్ల భాష పరిజ్ఞానాన్ని పెంపోందించేందుకు స్పెల్ బీ పోటీలు నిర్వహించగా వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు హాజరయ్యారు. ముగింపు కార్యక్రమానికి జిల్లా విద్యాధికారి రాధాకిషన్ హాజరై మాట్లాడుతూ సర్కారు బడుల్లో చదివే విద్యార్థులకు మరిన్ని అవకాశాలు కల్పిస్తే అత్యున్నతస్థాయికి ఎదుగుతారని, అందుకు కృషిచేస్తున్న భారతీ ఫౌండేషన్ సేవలు ప్రశంసనీయమని కొనియాడారు. ఆంగ్లమాధ్యమం ప్రవేశపెట్టడంలోనూ ఆంగ్లభాషా పరిజ్ఞానాన్ని పెంచడంలో కృషిచేస్తున్న ప్రభుత్వ ఉపాధ్యాయుల సేవలు మరింత విస్తృతపరచాలని ఆకాంక్షించారు. ఈ పోటీల్లో ప్రతిభకనపర్చిన విద్యార్థులకు డీఈవో చేతుల మీదుగా బహుమతి ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చిరంజీవి, ఎంఈవో రాజయ్య, భారతీ ఫౌండేషన్ ప్రతినిధి శ్రీనివాస్‌లు, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డీఈవో రాధాకిషన్

'విద్యార్థులకు బ్యాంకు ఖాతాలు ఇవ్వాలి'

ఎల్లారెడ్డిపేట: మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు బ్యాంకు ఖాతాలు ఇవ్వాలని కోరుతూ ఐఓబీ బ్యాంకు మేనేజర్‌కు ఎస్‌ఎఫ్‌ఐ విద్యార్థులు గురువారం వినతి పత్రం సమర్పించారు. ఈసందర్భంగా జిల్లా అధ్యక్షుడు మల్లారపు ప్రశాంత్ మాట్లాడుతూ స్కాలర్ షిప్ దరఖాస్తులకు బ్యాంకు ఖాతా తప్పని సరి అనే నిబంధన ఉన్నందున మేనేజర్ స్పందించి తక్షణమే విద్యార్థులకు ఖాతాబుక్కులను జారీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు దినకర్, రాకేశ్, ప్రవీణ్, భువనేశ్వర్, రేవతి, రేణుక, భవాణి, లావణ్యలు పాల్గొన్నారు.


బ్యాంకు మేనేజర్‌కు వినతి పత్రం ఇస్తున్న విద్యార్థులు

విద్యా సంస్థల బంద్ ప్రశాంతం

సిరిసిల్ల టౌన్ : విద్యారంగ సమస్యను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలంటూ కలెక్టరేట్ ముట్టడిలో పాల్గొన్న విద్యార్థులపై, ఏబీవీపీ నాయకులపై లాఠీచార్జి చేసి కేసులను పెట్టడాన్ని నిరసిస్తూ ఏబీవీపీ విద్యా సంస్థల బంద్‌కు పిలుపునివ్వగా గురువారం సిరిసిల్ల పట్టణంలోని విద్యా సంస్థల బంద్ ప్రశాంతంగా ముగిసింది. స్థానిక ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలలు, పాఠశాలల విద్యార్థులు తరగతులను బహిష్కరించి బంద్‌కు మద్దతు పలికారు. స్థానిక ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల ముందు ఏబీవీపీ ఆధ్వర్యంలో విద్యార్థులు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఏబీవీపీ జిల్లా కన్వీనర్ జింక అనిల్ మాట్లాడుతూ రూ. 1,700 కోట్ల బకాయిలను విడుదల చేయాలని ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని, ప్రభుత్వ జూనియర్ కళాశాలల మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించాలని డిమాండ్ చేశారు. పెంచిన డిగ్రీ సెమ్ ఫీజులు తగ్గించి ఉపకార వేతనాలను రూ. 10 వేలకు పెంచాలని అన్నారు. అవినీతి, ఆరోపణలను ఎదుర్కొంటున్న టీఎస్‌పీఎస్‌సీ రద్దు చేయాలని ఘంటా చక్రపాణి పదవిని తొలగించాలని రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమం చేపట్టారు. దీంట్లో భాగంగానే కలెక్టరేట్‌ల ముట్టడి చేపట్టిన విద్యార్థులపై లాఠీఛార్జి చేసి అక్రమ కేసులు పెట్టడాన్ని ఖండించారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు జింక శ్రీనివాస్, ఇటికాల వెంకటేశ్, అజయ్, నవీన్, సాయిలు పాల్గొన్నారు.

'జిల్లాలో బీజేపీ బలోపేతానికి కృషి చేస్తున్నాం...'

ముస్తాబాద్ : బీజేపీ బలోపేతానికి కృషి చేస్తున్నట్లు బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు ఎంపల్లి వంశీగౌడ్ పేర్కొన్నారు. ముస్తాబాద్ మండలంలోని పోతుగల్ గ్రామంలో మండల స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వంశీ మాట్లాడుతూ గడప గడకు బీజేపీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, రైతు బంధు పథకాలు తీసుకెళ్లాలన్నారు. టీఆర్ఎస్ వైఖరిని ఎండగట్టాలని సూచించారు. రానున్నది బీజేపీ హయామని తెలంగాణలో వచ్చేది బీజేపీ ప్రభుత్వమని పేర్కొన్నారు. బీజేపీని నరేంద్రమోదీ నాయకత్వంలో ప్రజలు విశ్వసిస్తున్నారని పేదలకు సేవ చేయడం కోసం కార్యకర్తలు శ్రమించాలన్నారు. తెలంగాణా విమోచన దినోత్సావాన్ని అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మెర్గు హన్మంతగౌడ్, వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రావు, మెర్గు అంజాగసడ్, దుర్గారెడ్డి, మల్లారపు సంతోష్ రెడ్డి, రాంగోపాల్, బాద నరేశ్, కార్తీక్ , దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.


వినతిపత్రాన్ని అందిస్తున్న బీజేపీ నాయకులు

'ప్రజా సమస్యలపై బీజేపీ ముందుండి ఉద్యమిస్తోంది'

తంగళ్లపల్లి: ప్రజల సమస్యలపై బీజేపీ ముందుండి ఉద్యమిస్తోందని బీజేపీ రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి గడ్డం నాగరాజు అన్నారు. గురువారం తంగళ్లపల్లి మండల బీజేపీ సమావేశం మండల శాఖ అధ్యక్షులు సురువు వెంకటి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అధితిగా హాజరైన నాగరాజు మాట్లడుతూ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో ముందుకెళ్లాలని ఎక్కడ సమస్య ఉన్న స్పందించాలని సూచించారు. అలాగు సమావేశంలో నేరెళ్ల సంఘటన, మధ్యమానేరు తదితర అంశాలపై పలు తీర్మాణాలు చేశారు. అనంతరం మండల కిసాన్ మోర్చా అధ్యక్షుడిగా నల్వాల జలందర్‌రెడ్డిను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు లింగం యాదవ్, వరి బాబు, దుర్గ ప్రసాద్, వెన్నమనేని రామరావు, గజభీంకర్ సంతోష్, కోడూరి సంతోష్, బామగారి పర్శయ్య ఘంట మహెశ్ తదితరులు పాల్గొన్నారు.

'ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు చేపట్టాలి'

ముస్తాబాద్ : ఉపాధ్యాయ బదిలీలు, పదోన్నతులు చేపట్టాలని టీపీయూఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉచ్చిడి పద్మారెడ్డి డిమాండ్ చేశారు. గురువారం ముస్తాబాద్ మండలంలోని ప్రాథమిక , ఉన్నత పాఠశాలల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అర్హత కలిగిన ఉపాధ్యాయులకు జూనియర్ లెక్చరర్స్‌గా పదోన్నతి కల్పించాలని డిమాండ్ చేశారు. సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరారు. మహిళా టీచర్లకు ఛైల్డ్ కేర్ లీవ్ మంజూరు చేయాలన్నారు. నోషనల్ ఇంక్రిమెంట్ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ తకార్యక్రమంలో టీఎస్‌యుఐ నాయకులు బ్రహ్మానందరెడ్డి, జి సత్యం, వీరారెడ్డిలు పాల్గొన్నారు.


సభ్యత్వనమోదు చేస్తున్న పద్మారెడ్డి తదితరులు

'బూత్‌స్థాయి నుంచి మరింత పార్టీని పటిష్టపరచాలి'

సిరిసిల్ల టౌన్ : కేంద్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు ప్రజల వద్దకు తీసుకెళ్లాలని, బూత్‌స్థాయి నుంచి పార్టీని మరింత పటిష్ట పరచాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు బీమవరం శ్రీనివాస్ అన్నారు. గురువారం సిరిసిల్ల పట్టణ బీజేపీ కార్యాలయంలో పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం పట్టణ అధ్యక్షుడు గౌడ వాసు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో అంజన్న, శ్రీనివాస్, రాజమల్లు, భాస్కర్, వేణు, సదానందం, మల్లేశం, సంతోష్, నరహరి, శ్రీనివాస్, ఎనగంటి నరేష్, నాయకులు పోతు లక్ష్మణ్, పోతు శ్రీనివాస్, సుంకోజు రమేష్, తదితరులు పాల్గొన్నారు.

'సెస్‌లో జరుగుతున్న కుంభ కోణాలపై విచారణ చేపట్టాలి'

సిరిసిల్ల రూరల్ : సిరిసిల్ల సహకార విద్యుత్ సరఫరా సంస్థలో జరుగుతున్న కుంభ కోణాలపై ప్రభుత్వం విచారణ చేపట్టి ఉద్యోగ నియామకాలను పారదర్శకంగా చేపట్టాలని సెస్ వినియోగదారుడు గున్నాల లక్ష్మణ్ కోరారు. సిరిసిల్ల జిల్లా కలెక్టర్ కృష్ణభాస్కర్‌ను గురువారం కలిసి సెస్‌లో జరిగే అవినీతిపై విచారణ చేపట్టాలంటూ వినతి పత్రాన్ని అందజేశారు. ఆయన మాట్లాడుతూ గతంలో 179 మంది కాంట్రాక్ట్ ఉద్యోగులను చట్ట విరుద్ధంగా అర్హత లేకున్నా ఉద్యోగాల్లో చేర్చుకున్నారని, 2011లో వీరిని రెగ్యూలర్ చేశారని అన్నారు. .సెస్‌లో జరుగుతున్న అవినీతి కుంభ కోణాలపై పూర్తి సమాచారం ఇవ్వాలంటూ సమాచార హక్కు చట్టం ద్వారా దరఖాస్తు చేసుకున్నా ఇప్పటి వరకు సమాచారం ఇవ్వడం లేదని లక్ష్మణ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పాలక వర్గంలో జిల్లా పరిధిలో ఉన్న యువతీ, యువకులకు అవకాశం కల్పించి టీఎస్‌పీఎస్ ద్వారా నియామకాలు చేపట్టాలని లక్ష్మణ్ కోరారు. త

త్వరితగతిన రిజర్వాయర్ పనులు పూర్తిచేయాలి: వైస్ ఎంపీపీ ఎల్లయ్య

కోనరావుపేట: మండలంలోని మల్కపేట రిజర్వాయర్ పనులను త్వరితగతిన పూర్తిచేయాలని కోనరావుపేట వైస్ ఎంపీపీ కచ్చకాయల ఎల్లయ్య అన్నారు. మల్కపేట రిజర్వాయర్ కట్ట పనుల కోసం సుద్దాల ఊర చెరువు ద్వారా మట్టి తరలించే పనులను గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రిజర్వాయర్‌లో భూములు కోల్పోతున్న వారికి నష్టపరిహారం త్వరితగతిన అందించాలన్నారు. రిజర్వాయర్ పనులు త్వరితగతిన పూర్తిచేయాలని సదరు కాంట్రాక్టర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు అంబోజ లక్ష్మీనారాయణ, జనత రాజయ్య, కాదాసు అంజయ్య, కుంటెల్లి రాజయ్య, నీరటి సంజీవ్, దొబ్బుల సంజీవ్, ఎరవెల్లి నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

వీహెచ్‌కు సన్మానం



వీహెచ్‌ను సన్మానిస్తున్న మున్నూరు కాపు సంఘం నాయకులు

వేములవాడ: సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, మాజీ రాజ్యసభ సభ్యుడు వీ హనుమంతరావును వేములవాడ మున్నూరు కాపు సత్రంలో ఘనంగా సన్మానించారు. నేరెళ్ల బాధితులను పరామర్శించడానికి వచ్చిన వీహెచ్ అనంతరం స్థానిక శ్రీరాజరాజేశ్వరీ మున్నూరుకాపు సత్రంను సందర్శించారు. ఈ సందర్భంగా సత్రం ప్రతినిధులు కూరగాయల కొమురయ్య, చిలుక రమేశ్ తదితరులు విహెచ్‌ను సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సంగీతం శ్రీనివాస్, సాగరం వెంకటస్వామి, ముడికె చంద్రశేఖర్, నాగం కుమార్ తదితరులు పాల్గొన్నారు.

'నులిపురుగు నివారణ మాత్రలు పిల్లలకు వేయించాలి'

కోనరావుపేట: నులి పురుగులను నివారించేందుకు పిల్లలందరికీ మాత్రలు వేయించాలని వైద్యాధికారి రవికుమార్ కోరారు. కోనరావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నులి పురుగు నివారణ మాత్రలను గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ నులి పురుగు నివారణ దినోత్సవం సందర్భంగా మాత్రలను పంపిణీ చేశామన్నారు. మాత్రలను ఒకటి నుంచి 19 సంవత్సరాల పిల్లలకు తప్పనిసరిగా వేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని గ్రామాల వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

చందుర్తిలో..

చందుర్తి: మండలంలోని చందుర్తి మూడపల్లి, కట్టలింగంపేట తదితర గ్రామాల్లోని ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థులకు గురువారం నులిపురుగుల నివారణ మాత్రలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వికృత్తి లక్ష్మీనారాయణ, గడప రఘుపతిరావు, గుమ్మడి ప్రసాద్, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

రుద్రంగిలో..

రుద్రంగి: మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలు, పలు ప్రైవేటు పాఠశాలల విద్యార్థులకు నులి పురుగుల నివారణ మాత్రలను గురువారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ఈత చెట్లను ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి..

చందుర్తి: మండల కేంద్రంలోని సర్వే నెం.176లోని ప్రభుత్వ భూమిలో ఈత మొక్కలను ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని గౌడ సంఘం నాయకులు గురువారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన చేశారు. ఈ సందర్భంగా గౌడ సంఘం నాయకులు మాట్లాడుతూ జూలై 2016న చందుర్తి తహసీల్దార్, ఎంపీడీవో, అబ్కారి సీఐ, ఎంపీపీ, జడ్పీటీసీ ఆధ్వర్యంలో హరితహారంలో భాగంగా మొక్కలను నాటామని, గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు ఆ భూమిని ఆక్రమించేందుకు బుధవారం అర్ధరాత్రి ట్రాక్టర్‌తో దున్ని ఈత మొక్కలను ధ్వంసం చేశారని తెలిపారు. అనంతరం డిప్యూటీ తహసీల్దార్, ఎస్ఐలకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు పులి గంగాధర్, గుగ్గిళ్ల గంగాధర్, బుర్ర నాంపెల్లి, పులి నారాయణ, కైరా వెంకటేశం, బి శంకర్, డి అంజయ్య, కే గంగాధర్, బి చంద్రయ్య, నాగుల శంకరయ్య, స్వామిగౌడ్, పర్శరాములు, మల్లయ్య, దేవయ్య, బాలరాజు, మల్లేశం, రామస్వామి, పర్శయ్య, శంకరయ్య, నవీన్ తదితరులు పాల్గొన్నారు.



ధ్వంసమైన మొక్కలను పరిశీలిస్తున్న అధికారులు

సీఎం సభకు తరలిన టీఆర్ఎస్ నేతలు

వేములవాడ: పోచంపాడులో ఏర్పాటు చేసిన శ్రీరాంసాగర్ పునరుజ్జీవ పథకం ప్రారంభోత్సవ కార్యక్రమానికి వేములవాడ నుంచి గురువారం టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు బయలుదేరారు. టిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎర్రం మహేశ్, పొలాస నరేందర్, రామతీర్థపు రాజు, నామాల లక్ష్మీరాజం, పుల్కం రాజు, గడ్డం హన్మాండ్లు, జడల శ్రీనివాస్, రాపెల్లి శ్రీధర్, ముప్పిడి శ్రీనివాస్, అన్నారం శ్రీనివాస్, వంగల రాజమల్లయ్య, లిక్కిడి మహేందర్, పెరుమాండ్ల రవిచంద్ర, సార్ల చారి, ఆరె సత్యనారాయణ, పెంట రామకృష్ణ తదితరులు పోచంపాడులో సీఎం సభకు తరలివెళ్లారు.



వేములవాడ నుంచి వెళ్తున్న టీఆర్ఎస్ నేతలు



నాంపెల్లి నుంచి వెళ్తున్న టీఆర్ఎస్ నాయకులు

వేములవాడ టౌన్: వేములవాడ రూరల్, అర్బన్ మండలాల్లోని టీఆర్ఎస్ నాయకులు పోచంపాడులో నిర్వహించే సభకు తరలివెళ్లారు. టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఊరడి ప్రవీణ్ ఆధ్వర్యంలో సంకెపెల్లి, రుద్రవరం, ఆరెపెల్లి, తిప్పాపూర్ టీఆర్ఎస్ నాయకులు, నాంపెల్లి గ్రామంలో సింగిల్ విండో ఛైర్మన్ నీలం శ్రీనివాస్, సెస్ రూరల్ డైరెక్టర్ జడల శ్రీనివాస్ ఆధ్వర్యంలో భారీగా టీఆర్ఎస్ నాయకులు తరలి వెళ్లారు. అనుపురం, కోడుముంజ గ్రామంలో మార్కెట్ కమిటీ ఛైర్మన్ ఎర్రం శ్రీలత మహేష్ ఆధ్వర్యంలో పోచంపాడు సభకు తరలివెళ్లారు. పోచంపాడు సభకు వెళ్లినవారిలో వేముల వాడ శ్రీనివాస్, మారవేని మల్లేశం, నగునూరి ఎల్లయ్య, బండారి శ్రీనివాస్, సల్మాన్‌రెడ్డి, బుర్ర మురళి, జడల రవి, పత్తేం మల్లేశం, గుండేకార్ల నరేష్, లింగయ్య, సుధాకర్, రెడ్డవేని పర్శరాములు, దేవదాసు, దుర్గయ్య, భీమిని మల్లేశం, బుర్ర మహేందర్ ఉన్నారు.

చందుర్తి: మండలంలోని వివిధ గ్రామాల నుంచి టీఆర్ఎస్ నాయకులు గురువారం పోచంపాడులో జరిగే ఎస్ఆర్ఎస్పీ పనుల శంకుస్థాపనకు తరలివెళ్లారు. పోచంపాడుకు వెళ్లినవారిలో ఎంపీపీ తిప్పని శ్రీనివాస్, సస్ డైరెక్టర్ అల్లాడి రమేష్, మార్కెట్ కమిటీ ఛైర్మన్ దప్పుల అశోక్, నాయకులు పొన్నాల శ్రీనివాస్‌రావు, మరాఠి మల్లిక్, శ్రావణ్, గంగాదర్, లస్మయ్య, శ్రీనివాస్, లక్ష్మణ్, ఇస్మాయిల్, లింగాల మల్లయ్య ఉన్నారు.

బోయినపల్లి: పోచంపాడు వద్ద జరిగిన సీఎం బహిరంగ సభకు టీఆర్ఎస్ బోయినపల్లి మండల అధ్యక్షుడు ఏనుగుల కనకయ్య ఆధ్వర్యంలో 15 బస్సుల్లో తరలివెళ్లారు. ఈ సందర్భంగా వాహనాలను మండల శాఖ అధ్యక్షుడు ఏనుగుల కనకయ్య జెండా ఊపి ప్రారంభించారు. సభకు వెళ్లిన వారిలో ఏఎంసీ వేములవాడ డైరెక్టర్లు గుంటి శంకర్, నిమ్మ శ్రీనివాస్‌రెడ్డి, మాంకాళి నగేష్, సర్పంచ్‌లు కొప్పుల మల్లేశం, కల్లెపెల్లి కృష్ణమూర్తి, నాయకులు తిరుపతి, గంగ సత్యం, సువీన్ యాదవ్, మంద వెంకటేష్ తదితరులు ఉన్నారు.

రుద్రంగి: పోచంపాడులో నిర్వహించే ఎస్ఆర్ఎస్పీ పునర్జీవ సభకు మండల కేంద్రం నుంచి టీఆర్ఎస్ నాయకులు, రైతులు తరలివెళ్లారు. పోచంపాడుకు తరలిన వారిలో జడ్పీటీసీ అంబాటి గంగాధర్, మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ గట్ల మీనయ్య, సర్పంచ్ గంగరాజు గంగమల్లయ్య, ఉప సర్పంచ్ కర్నవత్తుల లావణ్య దేవేందర్, మంచె రాజేశం, మాడిశెట్టి ఆనందం, కేసిరెడ్డి నర్సరెడ్డి, పిడుగు లచ్చిరెడ్డి, కాదాసుల లక్ష్మణ్, ఆకుల గంగారాం తదితరులు ఉన్నారు.

ఏబీవీపీ బంద్ విజయవంతం



కోనరావుపేటలో నిరసన తెలుపుతున్న ఏబీవీపీ నాయకులు

వేములవాడ: వేములవాడ పట్టణంలో విద్యాసంస్థల బంద్‌కు ఏబీవీపీ ఇచ్చిన పిలుపు మేరకు గురువారం బంద్ విజయవంతమైంది. ఈ సందర్భంగా పాఠశాలలల్లో విద్యార్థులు తరగతులు బహిష్కరించారు. ఈ సందర్భంగా ఏబీవీపీ నాయకుడు అనిల్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని కోరారు.

కోనరావుపేటలో..

కోనరావుపేట: మండలంలో గురువారం ఏబీవీపీ ఆధ్వర్యంలో విద్యాసంస్థల బంద్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏబీవీపీ మండల అధ్యక్షుడు జలందర్ మాట్లాడుతూ ఈ నెల 9న విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ రంగారెడ్డి జిల్లాలో శాంతియుతంగా చేపట్టిన కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమంలో పోలీసులు విద్యార్థులపై లాఠీచార్జి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు రవి, పవన్, సంతోష్, నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

'సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలి'

చందుర్తి : సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని సీపీఎస్ సీఈఏ జిల్లా అధ్యక్షుడు ఏ హరికృష్ణరెడ్డి అన్నారు. గురువారం సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరుతూ డిప్యూటీ తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు రామంచ రవీందర్, శంకరయ్య, ఏ కిషన్, వి తిరుపతి, ఎం శ్రీనివాస్, కే జనార్ధన్, రాజేశ్‌బాబు, బి రాజు, శ్రీనివాస్, రమ్య, హేమాజీ, తదితరులు పాల్గొన్నారు.



డిప్యూటీ తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేస్తున్న ఉద్యోగ సంఘాల నాయకులు

బోయినపల్లిలో..

బోయినపల్లి: సీపీఎస్ విధానాన్ని రద్దుపరిచి ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరుతూ బోయినపల్లి తహసీల్దార్ లీలారాణికి సీపీఎస్ ఉద్యోగ సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఎస్ జిల్లా అధ్యక్షుడు అయ్యన్నగారి హరికృష్ణరెడ్డి మాట్లాడుతూ సీపీఎస్ విధానంతో సీపీఎస్ ఉద్యోగులకు భద్రత లేకుండా పోయిందని అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి పాత పెన్షన్ విధానాన్ని అమలుపరచాలని అన్నారు. వినతి పత్రం అందించిన వారిలో మండల శాఖ ఉద్యోగులు వంశీకృష్ణ, ఫసీయోద్దీన్, శైలజ, స్రవంతి, విశాలక్ష్మి, లింగయ్య, రవి, గోపి, రోషిని తదితరులు పాల్గొన్నారు.

'ఆర్టీసీ మహిళా కార్మికుల సమస్యలు పరిష్కరించాలి'



డిపో ఎదుట ధర్నా చేస్తున్న మహిళా కార్మికులు

వేములవాడ టౌన్: ఆర్టీసీ మహిళా కార్మికుల సమస్యలు పరిష్కరించాలని వేములవాడ డిపో ఎదుట ఎస్‌డబ్ల్యూఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మహిళా కార్మికులు గురువారం ధర్నా చేశారు. వేములవాడ బస్ డిపోలో పనులు చేస్తున్న మహిళా కార్మికులకు న్యాయమైన సమస్యలను తీర్చాలని కోరారు. ప్రతి డిపోలో ప్రతి రూట్ వద్ద మరుగుదొడ్లు నిర్మించాలని, ప్రతి డిపోలో మహిళల కోసం ప్రత్యేక రూమ్ ఏర్పాటు చేయాలని, డిపోలో మహిళ కార్మికులపై జరుగుతున్న వేధింపులపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో కతీజ బేగం, మంజుల, భాగ్యలక్ష్మి, గంగాజల, స్వర్ణ, స్రవంతి, రవి, వేణు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మిద్దె రాములు జయంతి

చందుర్తి: మండల కేంద్రంలో ప్రాథమిక పాఠశాలలో ఒగ్గుకథ కళాకారుడు మిద్దె రాములు జయంతిని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా మిద్దె రాములు చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘ నేతలు వికృతి లక్ష్మీనారాయణ, ఎడ్ల కిషన్, కడెం నరేష్, ఎం శ్రీనివాస్ పాల్గొన్నారు.

'దుండగులను కఠినంగా శిక్షించాలి'

వేములవాడ: హైదరాబాద్‌లోని రామాంతపూర్‌లో గల ఛత్రపతి శివాజీ విగ్రహానికి చెప్పుల దండ వేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని జిల్లా ఆరె సంఘం అధ్యక్షుడు చిరంజీవి, ప్రధాన కార్యదర్శి కోలె కమలాకర్ కోరారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

తల్లిపాల వారోత్సవాలు..

ఎల్లారెడ్డిపేట : మండలంలోని వెంకటాపూర్ గ్రామపం చాయతీ పరిధిలోని అగ్రహారం అంగన్‌వాడీ కేంద్రంలో గురు వారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో పాల్గొన్న శివశోభ మాట్లాడుతూ తల్లిపాల ప్రాము ఖ్యతను గురించి తల్లులకు వివరించారు. వ్యాధుల నివార ణకోసం నులిపురుగుల నిర్మూలన మాత్రలను చిన్నారులకు అందించారు. అంగన్‌వాడీ కేంద్రంలోని పిల్లలకు పేట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పొన్నాల మంజుల, ఎంపీటీసీ ఉమ, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

13న మెగా గుండె వ్యాధుల శిబిరం

ఆంధ్రజ్యోతి, సిరిసిల్ల : జిల్లా ఆసుపత్రిలో ఐఎంఏ జిల్లా శాఖ, అపోలో రీచ్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఈనెల 13న నిర్వహించనున్న ఉచిత మెగా గుండె వ్యాధుల వైద్య శిబిరం పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ కృష్ణభాస్కర్ గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఐఎంఏ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ చింతోజు శంకర్, డాక్టర్ చంద్రశేఖర్‌లు మాట్లాడుతూ ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు జిల్లా ఆసుపత్రిలో ఈసీజీ, టూడీఏకో, రక్త పరీక్షలు నిర్వహి స్తారని తెలిపారు.

నులిపురుగు నివారణ మాత్రల పంపిణీ

ఇల్లంతకుంట : మండలంలోని అన్ని గ్రామాల్లో నులిపురుగు నివారణ మాత్రల పంపిణీ కార్యక్రమం జరిగింది. మండల కేంద్రం లోని ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నాయ కులు మాట్లాడుతూ నులిపురుగుల వల్ల పిల్లలు ఆరోగ్యంగా ఉండలే రన్నారు. ప్రభుత్వం నులిపురుగుల నివారణ మాత్రలు ప్రతి సంవ త్సరం రెండు సార్లు పంపిణీ చేస్తారని, పిల్లలకు తప్పకుండా వాడా లని అన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ అయిలయ్య, జడ్పీటీసీ సిద్దం వేణు, సెస్‌డైరెక్టర్ రమణారెడ్డి, ఉపాధ్యక్షుడు దొంతి మల్లయ్య, టీఆర్‌ఎస్ అధ్యక్షుడు గొడుగు తిరుపతి, సర్పంచ్ మామిడి సంజీవ్, ఎంపీటీసీ కొయ్యడ భాస్కర్, ఉపసర్పంచ్ కూనబోయిన బాలరాజు, వైద్యాధికారిణిలు లత, అవంతిక, హెచ్‌ఈఓ భరత్, నయిం, రవీం దర్, విజయలక్ష్మి, మల్లెంకి శ్రీనివాస్‌లతో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

డీలర్‌పై కేసు నమోదు

ఇల్లంతకుంట : మండలంలోని గాలిపెల్లి గ్రామ చౌకధరల దుకాణ డీలర్‌పై 6ఏ కేసు నమోదు చేశారు. గ్రామస్తుల ఫిర్యాదు మేరకు విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు తనిఖీ చేయగా దుకా ణంలో నిల్వ ఉండవలసిన దానికంటే తక్కువగా ఉండటంతో కేసున మోదు చేసినట్లు తెలిపారు. తనిఖీ కార్యక్రమంలో అధికారులు సుధా కర్‌రావు, రాజయ్య తదితరులు ఉన్నారు.

రేషన్ డీలర్‌గా నియామకం...

ఎల్లారెడ్డిపేట : మండలంలోని రాచర్ల గుండారం రేషన్ డీలర్‌గా ముడావత్ రాజేశ్వరిని నియమిస్తూ గురువారం స్థానిక ఆర్డీవో పాండురంగా, తహసీల్దార్ మధుసూదన్ నియామక పత్రాన్ని అంద జేశారు. రేషన్ డీలర్‌గా పనిచేస్తున్న భీంసింగ్ ఆర్థిక ఇబ్బందులతో గత రెండునెలల క్రితం ఆత్మహత్య చేసుకోగా మృతుడి భార్య రాజే శ్వరిని చౌకధరల దుకాణ డీలర్‌గా నియమించారు. ఈ కార్యక్ర మంలో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

'జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయాలి'

తంగళ్లపల్లి: మండల కేంద్రంలో జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని తహసీల్దార్‌కు కెకె విద్యార్థి సేన వినతి పత్రం సమర్పిం చింది. దీంతో పాటు కరీంనగర్‌లో వైద్య కళాశాలను సైతం ఏర్పాటు చేయాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సేన నాయకులు రాపెల్లి ప్రదీప్, రెడ్డిమల్లె ప్రదీప్, రాజభాను, బన్నీ, శేఖర్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

'స్ఫూర్తి యాత్రను విజయవంతం చేయండి'

గంభీరావుపేట (సిరిసిల్ల రూరల్) : తెలంగాణ జాయింట్ యాక్షన్ కమిటీ చేపట్టిన అమరవీరుల స్ఫూర్తి యాత్రను విజయవంతం చేయాలని రాజన్న సిరిసిల్ల జిల్లా అధికార ప్రతినిధి అబ్దుల్ మజహర్ కోరారు. గంభీరావుపేట మండల కేంద్రంలో గురువారం 4వ విడత అమరవీరుల స్ఫూర్తి యాత్ర వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అబ్దుల్ మజహర్ మాట్లాడుతూ ప్రొఫెసర్ కోదండరాం చేపట్టిన 4వ విడత అమరవీరుల స్ఫూర్తి యాత్ర ఈనెల 11, 12వ తేదీల్లో కామారెడ్డి, నిజామాబాద్ జిల్లాల్లో కొనసాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు దోసల భూపతి, తదితరులు పాల్గొన్నారు.

'సర్వాయి పాపన్న జయంతిని అధికారికంగా నిర్వహించాలి'

తంగళ్లపల్లి: ఈ నెల 18 న సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయం తిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని కల్లు గీతా వృత్తి దారుల సంఘం జిల్లా అధ్యక్షులు కందుకూరి రామాగౌడ్ డిమాండ్ చేశారు. గురువారం తంగళ్లపల్లి మండల కేంద్రంలో విలేఖరుల సమావేశంలో మాట్లడుతూ బహుజనులకు ఏకంచేసి సామంతరా జులుగా ఉన్న జమీందార్లను, సుబేదారులను ఎదిరించాడని అన్నారు. పాపన్నగౌడ్ నిర్మించిన 21 కోటలను పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దాలని, స్మృతి వనాలు ఏర్పాటుకల్లో చరిత్రను చేర్చాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నాయకులు గుగ్గిళ్ల శ్రీకాంత్‌గౌడ్, కొత్త రవీందర్‌గౌడ్, సుద్దాల రాంచంద్రంగౌడ్ తదిత రులు ఉన్నారు.

పోచంపాడ్‌కు తరలిన టీఆర్‌ఎస్ నాయకులు

సిరిసిల్ల రూరల్ : శ్రీరాంసాగర్ పునర్జీవ సభకు సిరిసిల్ల మండలం నుంచి ప్రజలు గురు వారం అధిక సంఖ్యలో తరలివెళ్లారు. మండలం లోని సర్దాపూర్, పెద్దూర్, పెద్దబోనాల, ముష్టిపెల్లి, రాజీవ్‌నగర్, చిన్నబోనాల, చంద్రంపేట, రగుడు గ్రామాల నుంచి రైతులు, ప్రజలు, మహిళా సంఘం సభ్యులు నిజామాబాద్ జిల్లా పోచంపాడు శ్రీరాం సాగర్ ప్రాజెక్టు వద్ద ఏర్పాటు చేసిన భారీ బహి రంగ సభకు తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జూపెల్లి శ్రీలత శ్రీనాథ్‌రావు, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు అగ్గిరాములు, సర్పంచ్ లు ఆదిపెల్లి లక్ష్మి దేవయ్య, కంచర్ల కవిత అమరేం దర్, గొల్లపల్లి బాలయ్యగౌడ్, పులి శ్రీనివాస్, పోచవేని గంగయ్యయాదవ్, ఎంపీటీసీ భూర మల్లికార్జున్, దడి గెల శ్రావణ్‌రావు, ముషికం దేవయ్య, భూక్య రెడ్డినా యక్, ఎస్‌కే అలీ, రమణారావు, తదితరులు ఉన్నారు.



గంభీరావుపేట నుంచి తరలివెళ్తున్న ప్రజలు

గంభీరావుపేట నుంచి..

మండల కేంద్రంతో పాటు నర్మాల, దమ్మన్నపేట, నాగంపేట, ముస్తాఫానగర్, మల్లారెడ్డిపేట, లింగన్న పేట, కొత్తపల్లి తదితర గ్రామాల నుంచి రైతులు, ప్రజలు తరలివెళ్లి ముఖ్యమంత్రి పాల్గొన్న బహిరంగ సభకు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గంగ సాయవ్వ, జడ్పీటీసీ మల్లుగారి పద్మ, దయాకర్‌రావు, కమలాకర్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

ఇల్లంతకుంట : మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన టీఆర్‌ఎస్ నాయకులు, రైతులు గురువారం పోచంపాడు సమావేశానికి తరలివెళ్లారు. ఈకార్యక్ర మంలో ఎంపీపీ అయిలయ్య, జడ్పీటీసీ సిద్దం వేణు, సెస్‌డైరెక్టర్ రమణారెడ్డి, టీఆర్‌ఎస్ అధ్యక్షుడు గొడుగు తిరుపతి, ఉపాధ్యక్షుడు దొంతి మల్లయ్య, సర్పంచ్‌లు కట్ట వెంకటరెడ్డి, మామిడి సంజీవ్, చొప్పరి శ్రీధర్, మ్యాకల శ్రీనివాస్, గుర్రం భూపతిరెడ్డి, మాతిరెడ్డి మంజుల కిషన్‌రెడ్డి, పోతరాజు పర్శరాం, వెంకటాచారి, ఎంపీటీసీలు బొప్ప నర్సయ్య, కొయ్యడ భాస్కర్, రొండ్ల తిరుపతిరెడ్డి, రాజేశం, యాస శైలజ, తలకపెల్లి లక్ష్మి, నాయకులు చల్ల నారాయణ, మీసరగండ్ల అనిల్‌కు మార్, మల్లెంకి శ్రీనివాస్, చొప్పరి ఆంజనేయులు, కూన బోయిన బాలరాజు, అవారి బాలయ్యలతో పాటు వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

ముస్తాబాద్: శ్రీరాంసాగర్‌తో ఆయకట్టు పొలాలు పునరుజ్జీవం పోసుకుంటాయని ముస్తాబాద్ మండల మండల జడ్పీటీసీ సభ్యుడు జనగామ శరత్‌రావు పేర్కొన్నారు. ఎస్‌ఆర్‌ఎస్‌పీ పునరుజ్జీవ ప్రారంభానికి ముస్తాబాద్ మండలం నుంచి వందలాది మంది రైతులు, టీఆర్‌ఎస్ నాయకులు తరలివెళ్లారు. ఈ కా ర్యక్రమంలో ఎంపీపీ అక్కరాజు శ్రీనివాస్, జడ్పీ కోఆ ప్షన్ మెంబర్ ఎండీ సర్వర్‌పాషా, సెస్ డైరెక్టర్ ఏనుగు విజయరామారావు, టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు కొమ్ము బాలయ్య, గోపాల్‌రావు, యాదగిరిగౌడ్, చక్రధ ర్‌రెడ్డి, సంతోష్‌రావు, నర్సింహరెడ్డి, పండరి, నల్ల నర్సయ్య, రాజిరెడ్డి నాయకులు తదితరులు పాల్గొ న్నారు.

తంగళ్లపల్లి: పోచంపాడులో నిర్వహించే ముఖ్య మంత్రి కేసీఆర్ సభకు తంగళ్లపల్లి మండలం నుంచి టీఆర్‌ఎస్ నాయకులు, రైతులు భారీగా తరలివెళ్లారు. ప్రతి గ్రామంలో బస్సును ఏర్పాటు చేయగా టీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలతో పాటు రైతులు కూడా వెళ్లారు. రాష్ట్ర నాయకులు చిక్కాల రామారావ్, సెస్ చైర్మన్ దోర్నాల లక్ష్మారెడ్డి, ఎంపీపీ జుపల్లి శ్రీలత శ్రీనా థ్‌రావు, జడ్పీటీసీ పుర్మాణి మంజుల లింగారెడ్డిలతో పాటు మండల శాఖ అధ్యక్షులు అంకరాపు రవీందర్ లతో పాటు టీఆర్‌ఎస్ ప్రజాప్రతినిధులు, టీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.త

'342 జీవోను పూర్తి స్థాయిలో అమలు చేయాలి'

సిరిసిల్ల టౌన్ : రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయుల పట్ల అధికారులు వివక్షను చూపుతున్నారని, 342 జీవోను పూర్తి స్థాయిలో ప్రభుత్వం అమలు చేయాలని తెలంగాణ ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్య క్షుడు బానోతు కిషన్‌నాయక్ అన్నారు. గురువారం సిరి సిల్ల పట్టణం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశా లలో జిల్లా అధ్యక్షుడు పిట్టల దేవరాజు అధ్యక్షతన జిల్లా స్థాయి ముఖ్య నాయకుల సమావేశం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా విద్యాధి కారి ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయుల పట్ల వివక్షను మానుకో వాలని, సస్పెండ్ అయిన కొరెపు శ్రీనివాస్ అనే ప్రభుత్వ ఉపాధ్యాయునికి వెంటనే పోస్టింగ్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనేక లోపాలు ఉన్న 342 జీవోను సరిచేసి క్యాడర్‌తో సంబంధం లేకుండా ఎస్సీ, ఎస్టీ ఉపా ధ్యాయుల ఉన్నత విద్యకు అనుమతించాలని కోరారు. ఈ నెల 21న పాఠశాల విద్యాశాఖ సంచాలకుల కార్యా లయాలు ముట్టడిస్తామని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి భీకూనాయక్, లక్ష్మీనారాయణ, కులేరి ప్రేమ్‌సాగర్, రవినాయక్, గిరి సురేష్, గోక యాదగిరి, రవి, రాజయ్య, ముఖేష్, శ్రీనివాస్, రమేష్, జగ్‌మల్, నరేందర్, బాలకిషన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు భాగస్వాములు కావాలి: జేసీ షేక్ యాస్మిన్‌బాషా

సిరిసిల్ల టౌన్ : ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిలో ప్రజలు కూడా భాగస్వాములు కావాలని రాజన్న సిరిసిల్ల జిల్లా జాయింట్ కలెక్టర్ షేక్ యాస్మిన్‌బాషా అన్నారు. గురు వారం సిరిసిల్ల పట్టణం సాయి నగర్‌లోని ప్రాథమిక పాఠశా లలో జరిగిన సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న జేసీ విద్యార్థులకు టై, బెల్ట్‌లను అందజేశారు. అనంతరం పాఠ శాలలోని విద్యార్థులకు నులి పురుగుల నివారణ గోలీలను విద్యార్థులకు అందజే శారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ప్రైవేటు పాఠశాలల విద్యార్థు లకు దీటుగా ఉత్తీర్ణతలో పోటీనిస్తున్నారని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలపై దృష్టి సారించామని, విద్యార్థు లకు సన్న బియ్యం, ఉచితంగా పాఠ్య పుస్తకాలను ప్రణాళికబద్ధంగా అందిస్తూ ప్రోత్సహిస్తున్నామని అన్నారు. డిజిటల్ తరగతులను నిర్వహిస్తున్నామని అన్నారు. సామాజిక సేవలకు ముందుకు రావాలని



మాట్లాడుతున్న జేసీ యాస్మిన్‌బాషా

పాఠశాలకు ప్యాంట్లు, టై, బెల్ట్‌లు ఉచితంగా అందజేసిన దాతలు రాజు, అంజిరెడ్డి, మహేష్‌లను అభినందిం చారు. చదువులతో పాటు విద్యార్థులు ఆటలు ఆడాలని శారీరకంగా వృద్ధి చెందడానికి ఆటలు దోహదపడతా యని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి రాంచందర్‌రావు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బి చంద్రకళ, ఎస్‌ఎంసీ చైర్మన్ కే పద్మ, మాజీ కౌన్సిలర్ నంది శంకర్, ఉపాధ్యాయులు, వేణు, గీత, ప్రియాంక, జ్యోతి, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

గుడిసెల్లో పేదల జీవనం దుర్భరం: చాడ వెంకటరెడ్డి

తంగళ్లపల్లి: గుడిసెల్లో వారి జీవనం దుర్భరం.. ఎండకు ఎండుతూ.. వర్షానికి తడుస్తూ సాగిస్తున్న జీవనం ప్రజాప్రతినిధులకు అధికారులకు కనబడడం లేదా అని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకటరెడ్డి ప్రశ్నించారు. గురువారం తంగళ్లపల్లి మండలం రాళ్ల పేట గ్రామంలోని తుర్కాశిపల్లె(గాంధీనగర్)లో ఆయన పర్యటించారు. ఇండ్ల కోసం దరఖాస్తులు చేసుకున్న రాలేదని, మరుగు దొడ్లు కూడా లేవని, తాగు నీటికి కూడా ఇబ్బంది ఉందని కాలనీ వాసులు మొర పెట్టుకు నారు. గుడిసె లోపలికి వెళ్లి వారు గుడిసెలలో జీవనం సాగిస్తుండడాన్ని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లడుతూ వంద శాతం మరుగుదొడ్ల నిర్మాణం పూర్తయిందని ప్రకటించిన అధికారులు గాంధీనగర్‌లో ఎన్ని నిర్మించారో చెప్పాలని డిమాండ్ చేశారు. తాగునీ టికి కిలో మీటర్.. బహిర్భూమికి రెండు కిలో మీటర్ల దూరం వెళ్తున్నారని, మనుషులు జీవించని గుడిసెలలో



మాట్లాడుతున్న చాడ వెంకటరెడ్డి

వారు కాలం వెళ్లదీస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వారికి ఇండ్లు మంజూరు చేయకుంటే వారి పక్షాన సీపీఐ పార్టీ పోరాడుతుందని అన్నారు. ఈ కార్యక్ర మంలో సీపీఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు, రాజశేఖర్, లచ్చయ్య, మల్లయ్య తదితరులు ఉన్నారు.

వ్యవసాయాధికారుల పోస్ట్‌కార్డు ఉద్యమం

సిరిసిల్ల రూరల్ : జోనల్ వ్యవస్థను తొలగించి వ్యవసాయ శాఖలో పదోన్నతులు కల్పించాలని వ్యవ సాయ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు కే తిరుపతి డిమాండ్ చేశారు. సిరిసిల్ల పట్టణంలోని జిల్లా వ్యవసా యశాఖ కార్యాలయంలో గురువారం వ్యవసాయాధికా రులను కలిసి జోనల్ వ్యవస్థను రద్దు చేసి పదోన్న తులు కల్పించాలంటూ పోస్టుకార్డులు రాసి ముఖ్య మంత్రి కేసీఆర్‌తో పాటు వ్యవసాయశాఖ డైరెక్టర్‌కు పోస్ట్ చేశారు. అనంతరం జరిగిన సమావేశంలో జిల్లా అధ్యక్షుడు తిరుపతి మాట్లాడుతూ 5వ జోన్‌లో ఏళ్ల తరబడి పదోన్నతులు లేక ఒకే పోస్టులో కొనసాగుతు న్నారని అన్నారు. వ్యవసాయ శాఖ అధికారులకు పదో న్నతులు కల్పించే వరకు పోస్ట్‌కార్డు ఉద్యమాన్ని జిల్లా వ్యాప్తంగా కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్ర మంలో ప్రధాన కార్యదర్శి వంశీకృష్ణ, సంతోష్‌కుమార్, అనిత, పూర్ణిమ, అనూష, భూంరెడ్డి, ఉమాపతి, సందీప్, సర్పరాజు, వెంకటేశ్, తదితరులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో ఇద్దరి మృతి

జగిత్యాల జిల్లా మెట్‌పల్లిలో రైతు, సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేటలో కూలీ..

కరీంనగర్ ఉమ్మడి జిల్లాలోని రెండు వేర్వేరు ప్రాంతాల్లో విద్యుదాఘాతానికి గురై గురువారం ఇద్దరు మృత్యువాత పడ్డారు. జగిత్యాల జిల్లా మెట్‌పల్లిలో ఒక రైతు.. సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేటలో ఒకరు మృతి చెందారు.

మెట్‌పల్లి టౌన్: మండలంలోని చింతలపేట గ్రామంలో గురువారం విద్యుదాఘాతంతో మద్దెల అనిల్ (35) అను రైతు మృతి చెందాడు. గ్రామ శివారులోని వ్యవసాయ స్థలానికి ఎప్పటిమాదిరిగానే పనులకు వెళ్లిన అనిల్ ప్రమాదవశాత్తు విద్యుత్ తీగలకు తగిలి అక్కడికక్కడే మృతి చెందినట్లు గ్రామస్థులు తెలిపారు. అనూహ్యంగా అనిల్ విద్యుదాఘాతానికి గురై మృతి చెందడంతో కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. అనిల్‌కు భార్య వనిత, ఇరువురు కుమార్తెలున్నారు. మృతుడు అనిల్ కుటుంబానికి ప్రభుత్వం రూ. ఐదు లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని టీపీసీసీ ఓబీసీ సెల్ కన్వీనర్ కొమిరెడ్డి విజయ్ ఆజాద్, నాయకులు బొత్కూరి రాజేందర్‌లు డిమాండ్ చేస్తున్నారు.

ఎల్లారెడ్డిపేటలో ఒకరు..

ఎల్లారెడ్డిపేట : విద్యుదాఘాతంతో ఓ నిండు ప్రాణం బలైంది. ఇంటి భవనానికి కొద్దిదూరంలోనే విద్యుత్ మెయిన్‌వైర్లు ఉండడంతో రాచర్లబొప్పాపూర్ గ్రామానికి చెందిన షేక్ నజీర్ (38) అనే దినసరి కూలీ




మృతి చెందిన అనిల్... ఎల్లారెడ్డిపేటలో మృతి చెందిన నజీర్

గురువారం మృత్యువాత పడ్డాడు. బాధితుల కథనం ప్రకారం బొప్పాపూర్ గ్రామంలోని ఓ కాలనీలో 33/11 కేవీ మెయిన్ వైర్లు నజీర్ ఇంటిముందు ఉన్నాయి. ఆయన భవనంపై ఓ చిన్నపాటి పందిరి వేస్తుండగా మెయిన్‌వైర్లు తగిలి విద్యుతాఘాతానికి గురై మృతిచెందాడు. విద్యుత్ మెయిన్‌వైర్లు ప్రాణాంతకంగా ఉన్నాయని వీటిని కొంత దూరంలోకి మార్చాలని కాలనీవాసులు మొరపెట్టుకున్నారు. దీనిని మార్చడం కోసం సుమారు రూ. 25వేల వరకు కాలనీ వాసులు పోగు చేశారు. కొద్దిదూరం మాత్రమే వీటిని తీశారు. ఉదయాన్నే నజీర్ భవనం ఎక్కి పందిరికోసం పనులు నిర్వహిస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ వైర్లు తగిలి షాక్ కొట్టి మృతి చెందాడు. మృతుడికి భార్య ఖలీలా, కూతురు, కొడుకు ఉన్నారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని స్థానికులు కోరారు. పోలీసులు సంఘటనాస్థలానికి వెళ్లి కేసు దర్యాప్తు జరుపుతున్నారు.

అనారోగ్యంతో వృద్ధురాలి ఆత్మహత్య

సిరిసిల్ల రూరల్ : అనారోగ్యం తట్టుకోలేక జీవితంపై విరక్తి చెంది ఎలుక మల్లవ్వ (85) అనే వృద్ధురాలు కార్గిల్‌లేక్‌లో దూకి గురువారం ఆత్మహత్యకు పాల్పడింది. పట్టణంలోని సాయినగర్‌కు చెందిన ఎలుక మల్లవ్వ రాజమల్లు దంపతులు వ్యవసాయం చేసుకుంటూ జీవిస్తుండేవారు. గతంలో భర్త రాజమల్లు చనిపోవడంతో మల్లవ్వ కొడుకు బాలయ్య వద్ద ఉంటోంది. ఆరు నెలల నుంచి అనారోగ్యంతో బాధపడుతోంది. ఆసుపత్రుల చుట్టూ తిరిగినా ఆరోగ్యం కుదుట పడకపోవడంతో కుటుంబానికి భారం కావద్దని బావించిన మల్లవ్వ బుధవారం మధ్యాహ్నం ఇంట్లో నుంచి వెళ్లిపోయింది. సాయంత్రం వరకు ఆమె ఆచూకి లేకపోవడంతో కుటుంబీకులు గాలిస్తుండగా గురువారం తెల్లవారుజామున పట్టణ శివారులో ఉన్న కార్గిల్‌లేక్‌లో మల్లవ్వ మృతదేహం కనిపించింది. చూసిన ప్రజలు కుటుంబీకులతో పాటు పోలీసులకు సమాచారం అందించారు. మృతదేహన్ని తీసి పోస్ట్‌మార్టం కోసం జిల్లా ఆసుపత్రికి తరలించారు. కొడుకు బాలయ్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

చిన్నారిని చితకబాదిన వృద్ధురాలు

అడ్డుకొని పోలీసులకు అప్పగించిన ప్రజలు

సిరిసిల్ల రూరల్ : సిరిసిల్ల పాతబస్టాండ్‌లో గురువారం సాయంత్రం చిన్నారిని వృద్ధురాలు చితకబాదుతుండడంతో ప్రజలు అడ్డుకున్నారు. వేములవాడ నుంచి వృద్ధురాలు మూడేళ్ల వయస్సు గల అమ్మాయితో కలిసి సిరిసిల్ల పాతబస్టాండ్‌కు చేరుకుంది. బిస్కెట్లు కావాలని చిన్నారి మారం చేయడంతో అగ్రహానికి లోనైన వృద్ధురాలు చిన్నారిని చావు దెబ్బలు కొడుతుండడంతో అక్కడే ఉన్న ప్రజలు అడ్డుకున్నారు. చిన్నారి ఎవరూ అంటూ అడిగితే పొంతనలేని సమాధానాలు చెప్పడంతో పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు పాతబస్టాండ్‌కు చేరుకుని వృద్ధురాలితో పాటు చిన్నారిని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఇంకా వివరాలు తెలియాల్సి ఉంది.



చిన్నారి

పేలుడు పదార్థాల పట్టివేత

● ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు



నిందితులతో పోలీసులు

వెల్గటూర్: అక్రమంగా పేలుడు పదార్థాలు తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై వెంకటేశ్వర్ రావు తెలిపారు. గురువారం ఎండపెల్లి స్టేజీ వద్ద పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తున్న సమయంలో ఓర్సు కృష్ణ, గోగుల అనిల్‌లు ట్రాక్టర్‌లో 30 జిలెటిన్ స్టిక్స్, 30 ఎలక్ట్రానిక్ డిటోనేటర్లు తరలిస్తూ పట్టుబడ్డారు. వాటిని స్వాధీనం చేసుకొని ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

వివాహిత ఆత్మహత్య

మల్లాపూర్: మండలంలోని చిట్టాపూర్‌లో బత్తిని సుప్రియ అలియాస్ ప్రతిభ(28) అను వివాహిత ఒంటిపై కిరోసిన్ పోసుకొని నిప్పంటించుకొని గురువారం ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్ఐ సతీశ్ తెలిపారు. మృతురాలి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉందని పేర్కొన్నారు.

డ్రోన్‌ల వినియోగంపై నిషేధాజ్ఞలు

కరీంనగర్ క్రైం : కరీంనగర్ కమిషనరేట్ పరిధిలో భద్రత కారణాల దృష్ట్యా పారాగ్లైడర్స్, రిమోట్ కంట్రోల్ డ్రోన్, రిమోట్ కంట్రోల్ మైక్రోలైట్ ఎయిర్‌క్రాఫ్ట్‌ల వినియోగాన్ని నిషేధించామని కరీంనగర్ పోలీస్ కమిషనర్ వీబీ కమలాసన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నిషేధాజ్ఞలు సెప్టెంబర్ 8వరకు అమల్లో ఉంటాయని పేర్కొన్నారు. పారాగ్లైడర్స్, రిమోట్ కంట్రోల్ డ్రోన్స్, రిమోట్ కంట్రోల్ మైక్రోలైట్ ఎయిర్‌క్రాఫ్ట్‌లు ఈ మధ్యకాలంలో వివాహాది శుభకార్యాలు, వివిధ కార్యక్రమాల సందర్భంగా వినియోగిస్తున్నారని తెలిపారు. ఉగ్రవాదులు, అసాంఘీకశక్తులు వీటిని వినియోగించే అవకాశాలున్నందున సాంకేతిక పరికరాల వినియోగాన్ని నిషేధించామన్నారు. ఎవరైనా వినియోగిస్తే పోలీసుల అనుమతి తీసుకోవాలన్నారు. ఈ మేరకు అధికారులకు ఆదేశాలు జారీ చేశామని తెలిపారు. నిబంధనలను ఉల్లంఘించిన వారిపై ఐపీసీ సెక్షన్ 188 ప్రకారం చర్యలు తీసుకుంటామని చెప్పారు.

రోడ్డు ప్రమాదంలో వృద్ధుడి దుర్మరణం

మానకొండూర్ : మండలంలోని ఈదులగట్టెపల్లి గ్రామ శివారులో గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో కరీంనగర్‌కు చెందిన రియాజ్ జాఫర్ (65) అనే వృద్ధుడు మృతి చెందాడు. ఈ ప్రమాదంలో మరో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. పూర్తి వివరాల ప్రకారం.. కరీంనగర్‌లోని ముఖరంపురకు చెందిన రియాజ్ జాఫర్ (65), మీర్ మదర్ హుస్సేన్(45)లు ఏపీ15 బీఎల్ 7272 నెంబర్ గల కారులో వ్యక్తిగత పనులపై వరంగల్‌కు వెళ్లారు. పని ముగించుకుని కరీంనగర్‌కు తిరిగి వస్తుండగా, టీఎస్ 03 టీఎల్ 8001 నెంబర్ గల కారు కరీంనగర్ నుంచి వరంగల్ కు వెళ్తూ మండలంలోని ఈదులగట్టెపల్లి గ్రామ శివారులో వరంగల్-రాయపట్నం ప్రధాన రహదారిపై జాఫర్ కారు ను వేగంగా ఢీకొంది. అదే వేగంతో కరీంనగర్ నుంచి వరంగల్ వెళ్తున్న ఏపీ 36 పీ 7494 నెంబర్ గల కారును కూడా ఢీకొంది. ఈ ప్రమాదంలో కరీంనగర్‌కు చెందిన రియాజ్ జాఫర్ అక్కడికక్కడే మృతి చెందాడు. అదే కారులో ప్రయాణిస్తున్న మీర్ మదర్ హుస్సేన్ అనే వ్యక్తితో పాటు వరంగల్‌కు చెందిన షాహిద్, నాగరాజ్‌లకు తీవ్రగాయాలు అయ్యాయి. సమాచారం తెలసుకున్న స్థానిక ఎస్ఐ ఇంద్ర సేనారెడ్డి సంఘటనా స్థలానికి చేరుకొని క్షతగాత్రులను చికిత్స నిమిత్తం కరీంనగర్ ప్రభుత్వాసుపత్రికి తరలించి రాకపోకలను పనరుద్ధరించారు. ఈ ప్రమాదంలో మృతుడి కారు ముందు భాగం నుజ్జునుజ్జు అయింది. మృతుల కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వివరించారు.



రియాజ్ జాఫర్ మృతదేహం

నేరెళ్ల ఘటనపై తొలి వేటు..

● సీసీఎస్ ఎస్ఐ రవీందర్ సస్పెన్షన్ ● మరికొందరు పోలీసులపై చర్యలు

సిరిసిల్ల : జాతీయ స్థాయిలో చర్చ నీయాంశంగా నేరెళ్ల ఘటనలో పోలీసులపై చర్యలు మొదలయ్యాయి. గురువారం రాత్రి డీఐజీ రవివర్మ విచారణ మేరకు రాజన్న సిరిసిల్ల జిల్లాలోని క్రైం కంట్రోల్ స్క్వాడ్ (సీసీఎస్) ఎస్ఐ రవీందర్‌ను సస్పెండ్ చేస్తూ వరంగల్ ఐజీ నాగిరెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు.. మరి కొందరు పోలీసులపై చర్యలు తీసుకునే అవకాశాలు ఉన్నాయి. పలువురికి మెమోలు కూడా జారీ చేసినట్లు సమాచారం. డీఐజీ రవివర్మ విచారణ జరిపి 24 గంటలు గడవకముందే పోలీ సులపై చర్యలు మొదలు కావడం చర్చనీయాంశంగా మారింది. ఈనెల 8న పురపాలక, ఐటీ శాఖ మంత్రి కే.తారకా రామారావు నేరెళ్ల సంఘటనలో అరెస్టయి షరతుల బెయిల్‌పై వేములవాడలో ఉంటున్న వారిని పరామర్శించి విషయా లను తెలుసుకున్నాడు. ఇలాంటి ఘటన జరగాలని ఎవరూ కోరుకోరని బాధితులకు అండగా ఉంటామని చెప్తూ డీఐజీ నివేదిక రాగానే బాద్యుతలపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. బుధవారం డీఐజీ రవి వర్మ వేములవాడలో బాధితుల నుంచి వివరాలను సేకరించారు. పోలీసులను విచారించి వెళ్లిన 24 గంటల్లోనే డీఐజీ నివేదిక మేరకు ఐజీ నాగిరెడ్డి సీసీఎస్ ఎస్ఐ రవీందర్‌ని సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. పోలీస్ హింసాత్మక చర్యకు ఎస్ఐని సస్పెండ్ చేయడంపై జిల్లాలో కలకలం రేపింది.

మొదటి నుంచి వివాదాస్పదుడే....

నేరేళ్ల ఘటనలో సస్పెన్షన్‌కు గురైన సీసీఎస్ ఎస్ఐ రవీందర్ మొదటి నుంచి వివాదాస్పదుడుగానే పేరు తెచ్చుకున్నాడు. 2009 బ్యాచ్‌కు చెందిన రవీందర్ తొలి పోస్టింగ్‌ను కూడా జిల్లాలోనే ఇల్లంతకుంట మండల పోలీస్ స్టేషన్‌కు వచ్చాడు. పలు రకాల అరోపణలు రావడంతో ఎస్పీకి అటాచ్ చేశారు. తిరిగి చొప్పదండికి బదిలీకాగా అక్కడి నుంచి జిల్లా ఏర్పడిన తర్వాత సిరిసిల్లకు సీసీఎస్ ఎస్ఐగా వచ్చారు.

హామీని నిలుపుకున్నాను..
మంత్రి కేటీఆర్

నేరెళ్ల బాధితులను పరామర్శించి ఇచ్చిన హామీని నిలుపుకున్నానని మంత్రి కేటీఆర్ ట్విట్టర్‌లో పోస్ట్ చేశారు. వేములవాడ ఆసుపత్రిలో బాధితులను మాట్లాడిన తర్వాత డీఐజీ నివేదిక ప్రకారం చర్యలు తీసుకుంటానని ప్రకటించినట్లే సీసీఎస్ ఎస్ఐని సస్పెండ్ చేసినట్లు పేర్కొన్నారు.

గోదావరిఖనిలో పొగాకు, గుట్కా పట్టివేత

కోల్‌సిటీ: గోదావరిఖనిలో గురువారం భారీగా నిషేధిత పొగాకు, గుట్కా ప్యాకెట్లను పట్టుకున్నట్టు వన్‌టౌన్ పోలీసులు తెలిపారు. వన్‌టౌన్ సీఐ గజ్జి కృష్ణ ఆధ్వర్యంలో రూ.2.54లక్షల విలువైన నిషేధిత పొగాకు, గుట్కా ప్యాకెట్లను స్వాధీనం చేసున్నారు. స్థానిక మారుతినగర్‌కు చెందిన కేదారి సదానందం ఇంట్లో సోదా చేయగా 1.23లక్షల విలువైన గుట్కా, పొగాకు వస్తువులు లభ్యం అయ్యాయి. చంద్రశేఖర్‌నగర్‌కు చెందిన శ్రీనివాస్ వద్ద 1.29 లక్షల విలువైన గుట్కా, పొగాకు వస్తువులు, మార్కండేయకాలనీకి చెందిన సాంబయ్య వద్ద 2,880 విలువ చేసే పొగాకు వస్తువులను స్వాధీనం చేసుకుని వీరిపై కేసు నమోదు చేసిట్టు పోలీసులు తెలిపారు. ఈ దాడుల్లో ఎస్ఐ మహేందర్, ఐడీ పార్టీ పోలీసులు ఉన్నారు.

ఇల్లందకుంటలో..

ఇల్లందకుంట: మండలంలోని రాచాపల్లి గ్రామపంచాయతీ ప రిధిలోని మల్లన్నపల్లె గ్రామంలోని ఓ కిరాణం షాపులో రూ. 1.15లక్షల విలువ గల గుట్కా ప్యాకెట్లను స్వాధీన పరుచుకున్నట్లు ఎస్ అనుమాళ్ల నరేష్‌కుమార్ తెలిపారు. అదే గ్రామానికి చెందిన చిదురాల అరుణ్‌కుమార్ కిరాణం షాపులో గుట్కాలు, అంబర్ ప్యాకెట్లు ఉన్న సమాచారం మేరకు గురువారం అతని ఇంట్లో సోదాలు నిర్వహించారు. నిషేదిత గుట్కాలు దొరికినట్లు ఆయన వెల్లడించారు. సుమారు వాటి విలువ రూ. 1.15లక్షల విలువ ఉంటుందని, సదరు కిరాణా షాపు యాజమానిని అదుపులోకి తీసుకొని రిమాండ్‌కు పంపనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

యువతి ఆత్మహత్య

కాల్వశ్రీరాంపూర్: మండలంలోని వెన్నంపల్లిలో పురుగుల మందు తాగి బియ్యాల సౌమ్య (17)అనే యువతి మృతి చెందింది. గ్రామానికి చెందిన సౌమ్య పెద్దపల్లిలోని ఓ ప్రైవేట్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతోంది. కొన్ని రోజులుగా అనారోగ్యం, కడుపు నొప్పితో బాధపడుతుండ డంతో పలు ఆ సుపత్రుల్లో చికిత్స చేయించుకుంది. అయినా కడుపునొప్పి తీవ్రత తగ్గలేదు. దీంతో బుధవారం రాత్రి సౌమ్య క్రిమిసంహారక మందు తాగింది. గమనించిన కుటుంబ సభ్యులు పెద్దపల్లి ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యమంలో మృతి చెందింది. వారి ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ ఉమాసాగర్ తెలిపారు.



మృతి చెందిన సౌమ్య

కాంట్రాక్టర్ల కోసమే ప్రాజెక్టుల రీ డిజైన్

● టీపీసీసీ ఉపాధ్యక్షుడు, మాజీ మంత్రి డి శ్రీధర్ బాబు

ఆంధ్రజ్యోతి, పెద్దపల్లి: ప్రాజెక్టుల రీ డిజైన్ కాంట్రాక్టర్లకు లాభం చేకూర్చేదిగా కనబడుతున్నదని, గడిచిన అరవై ఏళ్లలో రాష్ట్రంలో ఎవరూ ప్రాజెక్టులు కట్టనట్లు, ఇప్పుడే కడుతున్నట్లు టీఆర్ఎస్ ప్రభుత్వం హడావుడి చేస్తూ ప్రజలను మోసం చేస్తున్నదని టీపీసీసీ ఉపాధ్యక్షుడు, మాజీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు విమర్శించారు. జిల్లా కేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రైతుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని తమ ప్రభుత్వ హయాంలో శ్రీరాంసాగర్ ప్రాజెక్టుతో పాటు మానేర్ డ్యామ్‌ను నిర్మించామన్నారు. మానేరు నిర్మించడం వల్లే సీఎం కేసీఆర్ సిద్దిపేట నియోజకవర్గానికి తాగునీటిని తీసుకెళ్లి గెలుస్తూ వచ్చారన్నారు. ఇదే ఎస్సారెస్పీ నీటితో 2011లో ఉభయ గోదావరి జిల్లాల కంటే రికార్డు స్థాయిలో ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో వరి సాగు చేపట్టి దిగుబడులు సాధించారని గుర్తు చేశారు. 60 ఏళ్లలో కాంగ్రెస్ చేసిందేమీ లేదని, రాష్ట్రంలోని రైతులు ప్రాజెక్టులు చూడనట్లుగా టీఆర్ఎస్ నేతలు మాట్లాడడం సరైంది కాదన్నారు.

ఎస్సారెస్పీ ద్వారా ఎన్టీపీసీకి వచ్చే 6.5 టీఎంసీల నీళ్లు ఇవ్వాలని, మంథని ప్రాంత ఆయకట్టు భూములకు సాగునీటిని అందించేందుకు డిజైన్ చేసి శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టును చేపట్టింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని స్పష్టం చేశారు. ప్రాణహిత-చేవేళ్ల ప్రాజెక్టు రీ డిజైన్ పేరిట వేల కోట్ల రూపాయలను ఖర్చు చేస్తున్నారని ఆరోపించారు. తుమ్మిడిహెట్టి వద్ద బ్యారేజీ నిర్మించి 35 కిలోమీటర్ల వరకు సొరంగం మినహా శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు వరకు గ్రావిటీ ద్వారానే నీళ్లు వచ్చేలా ఇంజినీరింగ్ అధికారులు డిజైన్ చేశారన్నారు. ఇప్పుడు అలా చేయకుండా రీ డిజైన్ పేరిట ప్రాజెక్టులు చేపడుతున్నారన్నారు. శ్రీరాంసాగర్ ప్రాజెక్టు ఎగువ భాగాన మహారాష్ట్ర ప్రభుత్వం నిర్మించిన ప్రాజెక్టుల వల్ల ఎస్సారెస్పీలోకి నీళ్లు రావడం లేదో, మరో 20 ఏళ్ల వరకు భవిష్యత్తులో ప్రాణహితపై ప్రాజెక్టులు కట్టక పోతారా అని ఆయన అన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి డి శ్రీధర్ బాబు

తమ పార్టీకి చెందిన మర్రి శశిధర్ రెడ్డి, శాసనసభా పక్ష నేత జానారెడ్డి పంజాబ్, హర్యానా రాష్ట్రాలకు వెళ్లి అక్కడ సాగు నీటి కోసం చేపట్టిన చిన్న చిన్న నీటి వనరుల్లాగానే ఇక్కడ కూడా నిర్మిస్తే ప్రయోజనం ఉంటుందని, వ్యయం కూడా తక్కువగానే అవుతుందని ప్రభుత్వానికి నివేదించినా పట్టించుకోలేదని తెలిపారు. ఖమ్మం, నల్లగొండ, వరంగల్ జిల్లాల్లో ఎస్సారెస్పీ రెండో దశను స్థిరీకరించేందుకు చేపట్టిన కాంతానపల్లి ప్రాజెక్టును రీ డిజైన్ పేరుతో పక్కన పెట్టారన్నారు. ప్రాజెక్టుల ఆయకట్టు స్థిరీకరణకు తాము వ్యతిరేకం కాదని స్పష్టం చేశారు. రైతులకు సాగు నీరు కాంగ్రెస్ హయాంలో ఎన్నో ప్రాజెక్టులు నిర్మించామని తెలిపారు. ప్రాజెక్టుల రీ డిజైన్, ఎత్తిపోతలకు అయ్యే ఖర్చు భారం భవిష్యత్తులో రైతులపై పడే ప్రమాదముందన్నారు. ప్రాజెక్టులకు వెచ్చిస్తున్న ఖర్చుపై ఆలోచన చేయాలని ప్రభుత్వానికి సూచించారు. సమావేశంలో పార్టీ నాయకులు వేముల రామ్మూర్తి, ఈర్ల కొమురయ్య, యాట మల్లారెడ్డి, శశిభూషణ్ కాచె, నల్లగొండ కుమార్, మంథెన నర్సింగ్, కడార్ల శ్రీనివాస్, కనుకుంట్ల సదానందం, ఎండీ తాజ్, పెర్క సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

టీఎస్ ఎంసెట్ విద్యార్థులకు కౌన్సెలింగ్

● వ్యవసాయ, ఉద్యాన, వెటర్నరీ కోర్సులలో సీట్ల భర్తీ

● షెడ్యూల్ ప్రకటించిన వ్యవసాయ యూనివర్సిటీ

జగిత్యాల అగ్రికల్చర్: తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన ఎంసెట్ ర్యాంకుల ఆధారంగా వ్యవసాయ, ఉద్యాన, వెటర్నరీ కోర్సుల్లో సీట్లభర్తీకి ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఎస్.సుధీర్‌కుమార్ నోటిఫికేషన్ విడుదల చేశారు. ఈ మేరకు షెడ్యూల్ కూడా ప్రకటించారు. ర్యాంకుల ఆధారంగా తేదీలను ప్రకటించి, విద్యార్థులకు కౌన్సెలింగ్ నిర్వహించనున్నారు. యూనివర్సిటీలో ఈనెల 28న ఉదయం 10 గంటలకు ఓపెన్ కేటగిరిలో 187 నుంచి 1200వ ర్యాంక్ వరకు, మధ్యాహ్నం 2గంటలకు 1201-1700 ర్యాంకు గల అభ్యర్థులు కౌన్సెలింగ్‌కు హాజరు కావాల్సి ఉంటుంది. 29న ఉదయం 10గంటలకు ఓపెన్‌లో 1701-2100, మధ్యాహ్నం 2 గంటలకు 2101-2500 ర్యాంకు వరకు, 30న ఉదయం ఓపెన్‌లో 2501-2900, మధ్యాహ్నం 2901-3200వరకు, 31న ఉదయం 3201-3600 ర్యాంకు వరకు గల అభ్యర్థులు కౌన్సెలింగ్‌కు హాజరు కావాల్సి ఉంటుంది. సెప్టెంబర్ 1న ఉదయం 10 గంటలకు బీసీ-ఎ ఫార్వర్, నాన్ ఫార్వర్ కోటాల కింద 405-7300 ర్యాంకు వరకు, మధ్యాహ్నం 2 గంటలకు బీసీ-బి కేటగిరిలో 187-4600 ర్యాంకు గలవారు, సెప్టెంబర్ 4న ఉదయం 10 గంటలకు బీసీ-సీ కేటగిరిలో 1193-10000 వరకు, ఉదయం 11 గంటలకు బీసీ-డి కేటగిరిలో 396-4400 ర్యాంక్ వరకు, మధ్యాహ్నం 3 గంటలకు బీసీ-ఈ కేటగిరిలో 257-8000 ర్యాంక్ వరకు, సెప్టెంబర్ 5న ఉదయం 10 గంటలకు ఎస్సీ కేటగిరిలో 768-6600 వరకు, మధ్యాహ్నం 2 గంటలకు 6601-8000 వరకు, సెప్టెంబర్ 6న ఉదయం 10 గంటలకు ఎస్టీ కేటగిరిలో 895-6000 వరకు గల అభ్యర్థులు కౌన్సెలింగ్‌కు హాజరు కావాల్సి ఉంటుంది. పూర్తి వివరాలకు యూనివర్సిటీ వెబ్‌సైట్‌లో చూసుకోవాలని సూచించారు.

కేసీఆర్ సింహం కాదు నక్క

● 30 నుంచి నేరెళ్లలో ఆమరణ దీక్ష ● కాంగ్రెస్ నేత వి హనుమంతరావు

వేములవాడ: సీఎం కేసీఆర్ సింహం కాదు.. నక్క అని కాంగ్రెస్ సీనియర్ నేత, రాజ్యసభ మాజీ సభ్యుడు వి హనుమంతరావు అన్నారు. వేములవాడలోని డాక్టర్ మనోహర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నేరెళ్ల బాధితులను గురువారం ఆయన పరామర్శించి, గాయాలను పరిశీలించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను ఆయన కొడుకు సింహంతో పోల్చుతున్నారని, కానీ ఆయన సింహం కాదు నక్క అని అన్నారు. నేరెళ్ల గ్రామస్తులను పోలీసులు అన్యాయంగా చిత్రహింసలు పెట్టారని, థర్డ్ డిగ్రీ ప్రయోగించడానికి వారేమైనా నక్సలైటా, నయీం గ్యాంగు సభ్యులా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో రజాకార్ల రాజ్యాన్ని కళ్లకు కట్టినట్లుగా చూపిస్తున్నారని, దుబాయ్ షేకుల పాలనలోనూ ఇలాంటి చిత్రహింసలు ఉండవన్నారు. బాధితుల మర్మాంగాలకు కరెంట్ షాకు పెట్టారని, తన జీవితంలో ఇంత దారుణమైన సంఘటనను ఇప్పటివరకు చూడలేదని విమర్శించారు. నేరెళ్ల బాధితులను పరామర్శించడానికి వచ్చిన వారిని టూరిస్టులుగా అభివర్ణిస్తున్న కేటీఆరే పెద్ద టూరిస్టు అన్నారు. ఇసుక మాఫియా అనవద్దంటే కేటీఆర్ మాఫియా అనాలా అని ప్రశ్నించారు. కేసీఆర్ దొరతనాన్ని ఊరూరా తిరిగి ఎండగడతానని, నేరెళ్ల బాధితులకు ఒక్కొక్కరికి రూ. 20 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించి మెరుగైన వైద్యం అందించాలని డి మాండ్ చేశారు. లేకుంటే ఈ నెల 30 నుంచి నేరెళ్ల లో ఆమరణ దీక్ష చేపడతానని హెచ్చరించారు. నేరెళ్ల బాధితులకు న్యాయం జరిగేందుకు అవసరమైతే రా హుల్‌గాంధీ, సీతారాం ఏచూరి, మాయావతి, రాజా వంటి జాతీయస్థాయి నాయకులను తీసుకువస్తా న్నారు. బాధితులను పరామర్శించడానికి వచ్చిన మాజీ స్పీకర్ మీరాకుమార్‌ను అవమానించిన సీఎం కేసీఆర్ మొత్తం దళితులను అవమానించారని ఆరోపించారు. సమావేశంలో కాంగ్రెస్ నాయకులు సంగీతం శ్రీనివాస్, నాగం కుమార్, ముడికె చంద్రశేఖర్, నాగుల విష్ణుప్రసాద్, కూరగాయల కొమురయ్య, చిలుక రమేశ్ తదితరులు ఉన్నారు.



బాధితులను పరామర్శిస్తున్న వి.హనుమంతరావు

నేరెళ్ల ఘటనపై డీఐజీ నివేదిక ఏకపక్షమే

సిరిసిల్లరూరల్: నేరెళ్ల ఘటనపై డీఐజీ రవివర్మ ఏకపక్షంగా విచారణ చేపట్టి ప్రభుత్వానికి నివేదిక అందజేశారని సీసీఎస్ ఎస్సై రవీందర్ సస్పెన్షన్ కంటి తుడుపు చర్య అని కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు కెకె మహేందర్‌రెడ్డి ఆరోపించారు. గురువారం రాత్రి ఆయన విలేకరులతో మాట్లాడుతూ నేరెళ్ల ఘటనలో ఎస్సైతో పాటు 18 మంది పోలీసులు బాధితులను చిత్రహింసలు పెట్టారన్నారు. ఎస్పీని కలిసేందుకు వెళ్లిన బాధిత కుటుంబాలతో నిర్లక్ష్యంగా మాట్లాడారని తెలిపారు. డీఐజీ కేవలం బాధితులతోనే మాట్లాడి విచారణ చేపట్టారని, బాధిత కుటుంబాలను విచారించి సంఘటన స్థలాలను పరిశీలించకుండా ఏకపక్షంగా విచారణ చేపట్టి నివేదికను అందించారని ఆరోపించారు. ఈ ఘటనలో ఎస్సైతో పాటు పాల్గొన్న 18 మంది పోలీసులను సస్పెండ్ చేసి, ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయాలని మహేందర్‌రెడ్డి డిమాండ్ చేశారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 2, 6



మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): పిల్లల విద్యా విషయాల్లో శుభపరిణామాలు సంభవం. విదేశీ ప్రయాణాల కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. ప్రియతముల నుంచి ముఖ్యమైన సమాచారం అందుకుంటారు.



వృషభరాశి: (ఏప్రిల్21-మే20): గృహరుణాలు మంజూరవుతాయి. సమావేశాలు, శుభకార్యాలకు ఏర్పాట్లు చేస్తారు. బంధుమిత్రుల కలయికతో ఇల్లు సందడిగా వుంటుంది. ఆర్థిక విషయాల్లో కుటుంబ సభ్యుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది.



మిథునరాశి: (మే21-జూన్21): ప్రభుత్వ ఉద్యోగులు, రాజకీయ రంగానికి చెందిన వారికి ముఖ్య సమాచారం అందుతుంది. ప్రముఖుల సహకారంతో విద్యా సంస్థల్లో ప్రవేశం అందుకుంటారు. ఇంటర్వ్యూలలో నిరాశ తప్పకపోవచ్చు.



కర్కాటకరాశి: (జూన్22-జూలై23): ప్రణాళిక లోపించడం వల్ల ఆర్థిక విషయాల్లో అంచనాలు తప్పుతాయి. విద్య, కళలు, న్యాయ, బోధన, రక్షణ రంగాల వారికి కొంత వరకు ఆర్థికంగా ప్రోత్సాహకరం. చర్చలు, ప్రయాణాలకు అనుకూలం.



సింహరాశి:(జూలై24-ఆగస్టు23): ఆస్తి ఖర్చులు అంచనాలు మించుతాయి. బీమా, గ్రాట్యుటీ, పింఛన్, మ్యూచువల్ ఫండ్ వ్యవహారాలపై దృష్టి సారిస్తారు. విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. గతం నెమరవేసుకుంటారు.



కన్యారాశి: (ఆగస్టు24-సెప్టెంబర్23): సమావేశాలు, వేడుకల్లో ప్రముఖులను కలుసుకుంటారు. శ్రీవారు, శ్రీమతితో ప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి. ప్రత్యర్థులపై ఒక కన్నేసి ఉంచాలి. భాగస్వామి వైఖరి మనస్తాపం కలిగిస్తుంది.




తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): ఆస్పత్రులు, హోటల్, కేటరింగ్ రంగాలకు చెందిన వారు ఆర్థిక విషయాల్లో నిదానం పాటించాలి. సహోద్యోగులతో ఆర్థిక విషయాలలో చర్చకు వస్తాయి. వృత్తిపరమైన సమావేశాలు, శిక్షణ కార్యక్రమాల్లో పాల్గొంటారు.



వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): వృత్తి విద్యా కోర్సుల్లో చేరేందుకు పెద్దల సహకారం అందుకుంటారు. ఆర్థిక విషయాల్లో లక్ష్యాలు సాధిస్తారు. సృజనాత్మక ప్రతిభకు గుర్తింపు లభిస్తుంది. చిన్నారులు, ప్రియతముల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది.



ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): కుటుంబ వ్యవహారాల్లో అంచనాలు తప్పే అవకాశం వుంది. బదిలీలు, మార్పుల కోసం చేసే ప్రయత్నాలకు ఆటంకాలు ఎదురవుతాయి. కుటుంబ సభ్యుల వైఖరి ఉల్లాసం కలిగిస్తుంది. సమావేశాలు ఫలిస్తాయి.



మకరరాశి(డిసెంబర్22-జనవరి21): విలువైన పత్రాలు అందుకుంటారు. నిధుల సర్దుబాటుకు సంబంధించిన చర్చలు, ప్రయాణాలు ఫలిస్తాయి.ఆర్థిక విషయాల్లో సోదరీసోదరుల సహకారం అందుకుంటారు. సన్నిహితుల ఆరోగ్యం కలవరపెడుతుంది.



కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): పందాలు, పోటీలు, స్పెక్యులేషన్లలో ఆచి తూచి వ్యవహరించాలి. శ్రీవారు, శ్రీమతి కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. బంధుమిత్రుల సహకారంతో ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు.



మీనరాశి:(ఫిబ్రవరి19-మార్చి20): ఆస్పత్రులు, పరిశ్రమలు, వ్యవసాయ రంగాల వారు లక్ష్య సాధన కోసం అధికంగా శ్రమించాలి. ఆహార నియమాలు పాటిస్తారు. వృత్తి, వ్యాపారాల్లో లక్ష్య సాధనపై దృష్టి కేంద్రీకరిస్తారు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

జాగ్రత్తలు పాటించడం ద్వారా స్వైన్‌ఫ్లూను అరికట్టవచ్చు

ఇల్లంతకుంట : జాగ్రత్తలు పాటించడం ద్వారానే స్వైన్‌ఫ్లూను అరికట్టవచ్చునని జిల్లా వైద్యాధికారి రమేష్ సూచించారు. మండలంలోని జంగమరెడ్డిపల్లె గ్రామానికి చెందిన బాలసాని తిరుపతికి స్వైన్‌ఫ్లూ రావడంతో గ్రామంలో వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. వైద్యాధికారి రమేష్ గురువారం వైద్యశిబిరాన్ని పరిశీలించారు. రమేష్ మాట్లాడుతూ గ్రామస్థులందరి రక్త నమూనాలు సేకరిస్తున్నామన్నారు. స్వైన్‌ఫ్లూపై అవగాహన కల్పిస్తామన్నారు. ముఖ్యంగా పిల్లలు, వయస్సు పైబడిన వారు కొద్దిరోజుల పాటు మాస్కులు ధరించాలన్నారు. స్వైన్‌ఫ్లూ వైరస్ వల్ల వస్తుందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మరో రెండు రోజుల పాటు వైద్యశిబిరం కొనసాగుతుందన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నీరు నిల్వ ఉండకుండా చూడాలని అధికారులకు సూచించారు. జిల్లా మలేరియా అధికారి చంద్రశేఖర్, డాక్టర్లు లత, అవంతిక, సూపరిండెంట్ రాంరెడ్డి, ఉపసర్పంచ్ మంద బాల్‌రెడ్డి, కార్యదర్శి కవితారెడ్డి, హెచ్‌ఈఓలు భరత్, నయిం, రాజేందర్‌రాజు, జ్యోత్స్నలతో పాటు ఏఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తలు, గ్రామస్తులు ఉన్నారు.

భూ నిర్వాసితులకు నష్టపరిహారం అందించాలి

• బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఆది శ్రీనివాస్



మాట్లాడుతున్న ఆది శ్రీనివాస్

కోనరావుపేట: మల్కపేట రిజర్వాయర్‌లో భూములు కోల్పోతున్న నిర్వాసితులకు నష్టపరిహారం అందించి పనులు ప్రారంభించాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఆది శ్రీనివాస్ అన్నారు. కోనరావుపేట మండల కేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మల్కపేట రిజర్వాయర్‌లో భూములు కోల్పోతున్న నిర్వాసితులకు పరిహారం అందించకముందే పనులు ప్రారంభిస్తున్నారని ఆరోపించారు. ముందుగా నిర్వాసితులకు పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. అలాగే వేములవాడ కమాన్ నుంచి మర్తనపేట వరకు ప్రధానరహదారి పూర్తిగా చెడిపోయి అధ్వాన్నంగా మారిందన్నారు. అయినప్పటికీ ప్రభుత్వం ఇంతవరకు పట్టించుకోవడం లేదన్నారు. ఈ ప్రధాన రహదారి వల్ల వాహనదారులు, ప్రయాణికులు నానా ఇబ్బందులు పడుతున్నారన్నారు. వెంటనే రహదారి మరమ్మతులకు నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే టీఆర్‌ఎస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరారు. బీజేపీ నాయకులు ఆడెపు రవీందర్, సురేందర్‌రావు, బాలాజీ, జింక వెంకటి, గొట్టె రామచంద్రం, మెర్గ లక్ష్మణ్, డాక్టర్ మల్లేశం తదితరులు ఉన్నారు.

కళాకారులకు దైవం లాంటోడు మిద్దె రాములు

• టీజేఏసీ జిల్లా అధ్యక్షుడు బొజ్జ కనుకయ్య



కేక్ కట్ చేస్తున్న కళాకారులు

వేములవాడ టౌన్ : కళాకారులు మిద్దె రాములును ఒక దైవంలా భావిస్తున్నారని టీజేఏసీ జిల్లా అధ్యక్షుడు బొజ్జ కనుకయ్య అన్నారు. వేములవాడ మండలం తిప్పాపూర్ గ్రామంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద మిద్దె రాములు జయంతి సందర్భంగా కేక్ కట్‌చేశారు. అనంతరం వారు మాట్లాడు తూ ఒగ్గు కథకు పెట్టింది పేరు మిద్దె రాములు అని, ఒగ్గు కథ ప్రాము ఖ్యతను ప్రపంచ దేశాలకు తెలియజెప్పిన మహోన్నత వ్యక్తి అని పేర్కొన్నారు. నేరెళ్ల తిరుమల్‌గౌడ్, దుర్గం పర్శరాములు, మిద్దె పర్శరామలు, ఎల్లే పోచెట్టి, సోమినేని బాలు, చిలువేరి శ్రీనివాస్, తీగల శ్రీనివాస్, బోడ్డు రాములు, బుర్ర పర్శరాములు, తదితరులు పాల్గొన్నారు.

హమాలీ కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలి

• హమాలీ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుధాకర్

సిరిసిల్ల టౌన్ : భవన నిర్మాణ కార్మికుల తరహాలోనే హమాలీ కార్మికులు కూడా వెల్ఫేర్ బోర్డును ఏర్పాటు చేయాలని, హమాలీ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుధాకర్ అన్నారు. గురువారం సిరిసిల్ల పట్టణం పద్మశాలి కల్యాణ మండపంలో రాజన్న సిరిసిల్ల జిల్లా హమాలీ కార్మిక సంఘం ప్రథమ మహాసభలు జరిగాయి. ముఖ్య అతిథిగా పాల్గొన్న సుధాకర్ మాట్లాడుతూ హమాలీ కార్మికులకు భవన నిర్మాణ కార్మికులకు మాదిరిగానే సంక్షేమ పథకాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. అర్హులైన హమాలీ కార్మికులందరికీ డబుల్ బెడ్‌రూంలను ఇవ్వాలన్నారు. హమాలీ కార్మికులకు గుర్తింపు కార్డులు లేకపోవడం వల్ల అనేక సంక్షేమ పథకాలకు దూరమవుతున్నారని ప్రభుత్వం హమాలీ కార్మికులను గుర్తించి వారికి కూడా కార్డులను ఇవ్వాలని కోరారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా కార్యదర్శి వరాల రవికుమార్, సీఐటీయూ జిల్లా కార్యదర్శి మూషం రమేష్, సీపీఎం జిల్లా కార్యదర్శి పంతం రవి, నాయకులు ఎగమంటి ఎల్లారెడ్డి, ముద్రకోల అంజనేయులు, ముక్తికాంత్ అశోక్, గుర్రం అశోక్, చిలుక భూమయ్య, చిలుక బాబు, గణేష్, ఎర్రవెల్లి నాగరాజు, పసుల మారుతి, పాల్గొన్నారు.

కల్తీమయం..

- బ్రాండెడ్ కంపెనీల పేరుతో కల్తీ ప్యాకెట్లు
- పొడుల తయారీలో భారీ మోసం
- టాస్క్‌ఫోర్స్ దాడుల్లో భీతిగొలిపే వాస్తవాలు ఎన్నో...
- నిద్రపోతున్న ఆహార తనిఖీ అధికారులు
- రాజన్న సిరిసిల్ల జిల్లాలో పప్పులు, కారం, నెయ్యి, కల్తీనే..



బ్రాండెడ్ పేర్లతో ఉన్న కవర్లు



టాస్క్‌ఫోర్స్ పోలీసుల దాడులు

ఆంధ్రజ్యోతి, సిరిసిల్ల: కల్తీ మాయలో ఏదీ నాణ్యత గల వస్తువో తెలియని పరిస్థితి నెలకొంది.. బ్రాండెడ్ కవర్లలో కల్తీ సరుకులు కలిపి అమ్మేస్తున్నారు. ... కారంపొడి, టీ పొడి, మసాలా పొడులు ఏ పొడులైనా రాజన్న సిరిసిల్ల జిల్లాలో కల్తీ అయిపోతున్నాయి. పరిపాలనా సౌలభ్యం కోసం ఏర్పడిన జిల్లాలో కల్తీ వ్యాపారం జోరుగా సాగుతున్నా అహార తనిఖీ అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు.. పోలీస్, టాస్క్‌ఫోర్స్ దాడుల్లో భారీగా కల్తీ నిల్వలు బయటపడుతున్నాయి. భారీఎత్తున లక్షల విలువైన కల్తీ సరుకుల ప్యాకింగ్ కేంద్రం ఇటీవలే వెలుగులోకి వచ్చింది. నిత్యావసర సరుకుల అక్రమాల్లో కోట్లాది రూపాయలు లావాదేవీలు జరిగిపోతూనే ఉన్నాయి. పండుగల సమయంలో కల్తీనూనె, కల్తీ నెయ్యి, బ్రాండెడ్ కంపెనీల కవర్లలోనే మార్కెట్‌లోకి వస్తున్నాయి. కృతిమ రంగులు కలిపి నెయ్యిగా మార్కెట్‌లోకి తెస్తే తెల్లపత్తి నూనెను పొద్దుతిరుగుడు నూనెలో కలిపి అమ్మకాలు సాగిస్తున్నారు. ఇటీవలే వేములవాడ, సిరిసిల్ల కేంద్రాల్లో టాస్క్‌ఫోర్స్ అధికారులు ట్రేడర్స్ దుకాణాలపై దాడులు చేస్తే దాదాపు రూ.50 లక్షల విలువైన కల్తీ నూనె బయటపడింది. నూనెల్లో అముదం, ఖనిజతైలం, జంతువుల కొవ్వును కరిగించి కల్తీ చేసిన నూనెను విక్రయిస్తున్నట్టు రుజువైంది. నూనెతో పాటు కల్తీ సరుకులు కూడా ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్నాయి.బియ్యం తూకంలో మోసాలు కొనసాగుతున్నాయి. నిషేధంలో ఉన్న కేసరిపప్పు కూడా కందిపప్పులో చేర్చి అమ్మకాలు సాగిస్తున్నారు. 25 కిలోల బ్యాగ్ బియ్యంలో 24 కిలోలే తూకం వేస్తున్నారు.

భారీగా కల్తీ పొడుల విక్రయాలు...

జిల్లా కేంద్రంలో రెడీమేడ్‌గా దొరుకుతున్నాయని మసాలా పొడులను కొంటే కల్తీతో మోసపోతున్నారు. అల్లం, మసాలా, పొడుల్లో భారీగా మోసం జరుగుతోంది. అల్లం పేస్ట్‌లో ఆలుగడ్డ కలిపేస్తున్నారు. చివరకు పాలల్లో కూడా గంజి, పాలపొడి, సోడియం కార్బొనేట్, యూరియా, అమ్మోనియా వంటి రసాయనాలు కలుపుతున్నట్లుగా తెలుస్తుంది. మిరప పొడిలో ఇటుకపొడి కూడా కలుస్తుంది. కాఫీ పొడిలో చింతగింజలు కలిసిపోతున్నాయి. గత వారం రోజుల క్రితం సిరిసిల్ల పట్టణంలోనే కల్తీ పొడుల తయారీ బ్రాండెడ్‌గా ఉండే కవర్లలో ప్యాక్ చేసి విక్రయించే కేంద్రంపై టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడులు చేసి పట్టుకున్నారు. దాదాపు రూ 10 లక్షల విలువైన సరుకులను స్వాధీనం చేసుకున్నారు. కల్తీ కేసుల్లో పలువురిని ఆరెస్ట్ చేసిన కల్తీ వ్యవహారం మాత్రం గుట్టు చప్పుడు కాకుండా కొనసాగుతునే ఉంది.

కనిపించని ఆహార నియంత్రణ అధికారులు

రాజన్న సిరిసిల్ల జిల్లా ఏర్పడిన తర్వాత జిల్లాకు గెజిటెడ్ ఫుడ్ ఇన్‌స్పెక్టర్‌ను నియమించినా జిల్లాలో కనిపించిన దాఖలాలు లేవు. చివరకు ఆర్డీవో కార్యాలయం సమీపంలో ఏర్పాటు చేసిన ఆహారపు నియంత్రణ అధికారి కార్యాలయానికి ఎప్పుడు తాళం వేసే ఉంటోంది. సిద్ధిపేటకు చెందిన నియంత్రణ అధికారికి జిల్లా బాధ్యతలు అప్పగించినా ఇక్కడికి వచ్చి తనిఖీలు చేసిన సందర్భాలు లేవు.

2006 ఆహారపు పరిరక్షణ ప్రమాణపు చట్టం ప్రకారం, 2011 నిబంధనలు నియమావళి చట్టం ప్రకారం పరిరక్షణ లేని ఆహార పదార్థాలను తయారు చేసిన అమ్మినా, నిల్వఉంచినా, సరఫరా చేసినా, దిగుమతి చేసుకున్నా, లైసెన్స్ లేకపోయినా చట్టరీత్యా శిక్ష పడుతుంది. కానీ జిల్లాలో వ్యాపారులు తమకు ఏమి పట్టనట్లుగా ఇష్టారాజ్యంగా అమ్మకాలు సాగిస్తూనే ఉన్నారు.

నేరెళ్ల ఘటనపై సీబీఐ విచారణ జరిపించాలి

• రాచరిక పాలనపై రాష్ట్రపతికి ఫిర్యాదు చేస్తాం: గజ్జెల కాంతం



నేరెళ్ల బాధితులను పరామర్శిస్తున్న గజ్జెల కాంతం

వేములవాడ : నేరెళ్లలో దళితులు, బలహీనవర్గాల ప్రజలను పోలీసులు చిత్రహింసలకు గురిచేసిన ఘటనపై కేంద్ర దర్యాప్తు సంస్థ సీబీఐతో విచారణ జరిపించాలని రాష్ట్ర ప్రజాసంఘాల జేఏసీ చైర్మన్ గజ్జెల కాంతం డిమాండ్ చేశారు. వేములవాడలోని డాక్టర్ మనోహర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నేరెళ్ల బాధితులను గురువారం ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా గజ్జెల కాంతం మాట్లాడుతూ కూలీనాలి చేసుకొని బతికే దళితులను, వెనుకబడిన ప్రజలను పోలీసులు చిత్రహింసలకు గురిచేసి థర్డ్ డిగ్రీ ప్రయోగించారని, స్వయంగా ఎస్పీ విశ్వజిత్ కులం పేరిట దూషిస్తూ బూటు కాళ్లతో తన్నారని బాధితులు చెబుతున్నారన్నారు. నేరెళ్ల ఘటనలో పోలీసుల వైఖరి క్షమార్హం కాదని, ఈ ఘటనపై తక్షణమే సీబీఐ విచారణకు ఆదేశించాలని, రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగంపై తమకు నమ్మకం లేదని అన్నారు. రాష్ట్రంలో కొనసాగుతున్న అరాచక, రాచరిక పాలనపై త్వరలో రాష్ట్రపతికి ఫిర్యాదు చేస్తామని, నేరెళ్ల ఘటనపై కేంద్ర హోంశాఖను ఆశ్రయిస్తామని, సుప్రీం కోర్టుకు వెళతామన్నారు. రాష్ట్రంలో ఇసుక మాఫియాకు ఇప్పటివరకు 43 మంది బలి అయితే స్పందించని ప్రభుత్వం ఇసుక లారీలు దహనం చేస్తే తీవ్రంగా స్పందించి అక్రమ కేసులు బనాయించిందని ఆరోపించారు. తన నియోజకవర్గంలో ఏం జరుగుతుందో నెలరోజులు దాటినా మంత్రి కేటీఆర్‌కు తెలియకపోవడం విడ్డూరమని, వరంగల్ ఎంజీఎం వైద్యులు నలభై రోజులు దాటిన తరువాత పరీక్షలు చేస్తే ఏం తెలుస్తుందని ప్రశ్నించారు.

జిల్లాలో స్వచ్ఛ వారోత్సవాలు


ఆంధ్రజ్యోతి, సిరిసిల్ల : రాజన్న సిరిసిల్ల జిల్లాలో స్వచ్ఛ మిషన్ వారోత్సవాలు నిర్వహించాలని జిల్లా వందశాతం మరుగుదొడ్ల లక్ష్యాన్ని పూర్తి చేసి తెలంగాణ రాష్ట్రంలోనే ఓడీఎఫ్‌గా నిలిచిందని జిల్లా కలెక్టర్ కృష్ణభాస్కర్ ఒక ప్రకటనలో తెలిపారు. స్వచ్ఛ తెలంగాణలో భాగంగా ఈ నెల 15వ తేదివరకు అన్ని మండల, గ్రామాల్లో స్వచ్ఛత కార్యక్రమాలను విసృతంగా చేపట్టాలని అన్నారు. కొత్తగా ఎర్పడిన జిల్లాలో మొదటి ప్రయత్నంలోనే ఓడీఎఫ్‌గా నిలిచామని ఇదే స్ఫూర్తితో అన్నీ రంగాల్లో ముందు నిలవాలని అన్నారు. మండల స్థాయిలో చేపట్టే కార్యక్రమాలపై సూచనలు చేశారు.

ఆసుపత్రులపై జరుగుతున్న దాడులు..

ఎస్పీకి ఫిర్యాదు

• ఐఎంఏ జిల్లాశాఖ సమావేశం

ఆంధ్రజ్యోతి, సిరిసిల్ల : జిల్లాలో ఆసుపత్రులపై తరుచుగా జరుగుతున్న అకారణమైన దాడులపై ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జిల్లాశాఖ సమావేశమైంది. గురువారం సిరిసిల్ల జిల్లాలో ఆసుపత్రులకు వచ్చిన రోగులకు అత్యవసర పరిస్థితుల్లో వైద్య సేవలు అందించినా పరిస్థితి విషమించడం ప్రాణాపాయ స్థితికి చేరుకున్న సంధర్భాల్లో ఘటనలు చోటుచేసుకుంటున్నాయి. దానిపై సమావేశమై జిల్లా ఎస్పీ విశ్వజిత్ కంపాటికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఐఎంఏ డాక్టర్లు మాట్లాడుతూ కొన్ని సమయాల్లో ప్రాణాపాయ స్థితికి రోగులు చేరుకున్నప్పుడు రోగులను ప్రధానమైన ఆసుపత్రులకు పంపిస్తున్నామని అన్నారు. రోగులకు సంబంధించిన వారు, ఇతర వ్యక్తులు హాస్పిటల్‌లోకి చొరబడి విధ్వంసాలు, డాక్టర్లపై దాడి చేసి డబ్బుల కోసం బెదిరిస్తున్నారని తెలిపారు. రోగులకు సేవలు అందించకుండా ఆటంకపరుస్తున్నారని, డాక్టర్లను భయబ్రాంతులకు గురి చేస్తున్న వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకొని రక్షణ కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ జిల్లా కార్యదర్శి డాక్టర్ పి చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు డాక్టర్ రాధాకృష్ణ, డాక్టర్ రవీంద్ర, డాక్టర్ సుమన్‌మోహన్‌రావు, డాక్టర్ మురళీకృష్ణ, డాక్టర్ కందేపీ ప్రసాద్‌రావు, డాక్టర్ రమణారావు, డాక్టర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.



జన గోదారి

ఎస్సారెస్పీ 'పునరుజ్జీవ' సభ సక్సెస్

అన్నిదారులూ 'సాగర'ంవైపే.. ఎటూ చూసినా జనమే జనం.. వెరసి గోదారి జనసంద్రంగా మారింది. గురువారం ముఖ్యమంత్రి కేసీఆర్ నిజామాబాద్ జిల్లా పోచంపాడ్ వద్ద శంకుస్థాపన చేసిన ఎస్సారెస్పీ పునరుజ్జీవ పథక ప్రారంభోత్సవానికి రాష్ట్ర నలుమూలల నుంచి పెద్దసంఖ్యలో టీఆర్ఎస్ శ్రేణులతో పాటు అన్నదాతలూ తరలొచ్చారు. ఈ సందర్భంగా కేసీఆర్ ప్రసంగం సభికులను విశేషంగా ఆకట్టుకుంది. ముఖ్యమంత్రి ప్రసంగిస్తున్నంత సేపు ప్రజలు చప్పట్లు, ఈలలతో సభను హోరెత్తించారు. మొత్తమ్మీద సీఎం 'పునరుజ్జీవ' సభ సక్సెస్ కావడంతో టీఆర్ఎస్ శ్రేణుల్లో నూతనోత్తేజం నెలకొంది.

- ఆంధ్రజ్యోతి, నిజామాబాద్

సాంస్కృతిక కార్యక్రమాలతో ఆకట్టుకుంటున్న కళాకారులు

నిజామాబాద్ జిల్లా పోచంపాడ్ వద్ద సభావేదికపై టీఆర్ఎస్ మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు ఇతర ప్రజాప్రతినిధులు

ఎస్సారెస్పీ వద్ద ఏర్పాటు చేసిన భారీ కటౌట్

పోలీసుల బందోబస్తు

ప్రాంగణంలో పులిహోర తింటున్న రైతులు

వర్షానికి పరదా అడ్డుపెట్టుకున్న పోలీసులు

ఎస్సారెస్పీ వద్ద స్తంభించిన ట్రాఫిక్

సభావేదిక వద్దకు వస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్

శంకుస్థాపన పనులకు పూజ చేస్తున్న కేసీఆర్

సభా ప్రాంగణంలో ఎండవేడిమికి పేపర్లను అడ్డుపెట్టుకున్న మహిళలు

ఎస్సారెస్పీ పునరుజ్జీవ పనులకు శంకుస్థాపన చేస్తున్న సీఎం

పైలాన్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

ప్రసంగిస్తున్న ముఖ్యమంత్రి

సభలో కేసీఆర్‌కు సన్మానం



థాయ్‌లాండ్‌లోని చియాంగ్ మాయ్ పట్టణానికి సమీపంలో ఉన్న అడవుల్లో ఓ ఏనుగుల సంరక్షణ కేంద్రం ఉంది. దాని పేరు 'మేసా ఎలిఫెంట్ క్యాంప్'. అక్కడ చూస్తే.. ఓ వైపు ఏనుగులు.. ఫుట్‌బాల్‌తో బిజీగా ఆడుకుంటుంటాయి. ఇంకో వైపు గొప్ప కళాకారులకి మల్లే.. కాన్వాస్‌పై అందంగా బొమ్మలేస్తుంటాయి. మరోవైపు సందర్శకులను అంబారీపై కూర్చొపెట్టుకుని అరణ్య సోయగాల్ని చూపిస్తుంటాయి. జలకాలాడుతూ ఆనందించేవి కొన్నయితే.. భారీ దుంగలు మోస్తూ శ్రమించేవి ఇంకొన్ని.

ఎలిఫెంటాస్టిక్ ఆర్ట్

థాయ్‌లాండ్‌కు, ఏనుగులకు మధ్య ఎన్నో ఏళ్ల అనుబంధం! అందుకే థాయ్‌లాండ్ వాసులకు ఏనుగులంటే అమితమైన ప్రేమ. థాయ్‌లాండ్‌లో ఏనుగుల సంఖ్య కూడా ఎక్కువే. వాటి సంరక్షణ కోసం చియాంగ్ మాయ్‌లో 'మేసా ఎలిఫెంట్ క్యాంప్' అనే ఓ సంరక్షణ కేంద్రం ఉంది. అందులో ఏనుగుల బాగోగులు చూడటంతో పాటు, వాటికి రకరకాల విద్యలు నేర్పిస్తారు. మేసా క్యాంప్‌లోని ఏనుగులు ఫుట్‌బాల్ ఆడతాయి, రన్నింగ్ రేసులో పాల్గొంటాయి. ముఖ్యంగా అందంగా బొమ్మలేస్తాయి. సందర్శకులను ప్రేమతో ఆశీర్వదిస్తాయి.



ఒకప్పటితో పోల్చితే థాయ్‌లాండ్‌లో ఏనుగులు సంఖ్య చాలా తగ్గిపోయింది. వాటి సంఖ్యను పెంచాలనే ఉద్దేశంతోనే 'మేసా ఎలిఫెంట్ క్యాంప్' ప్రారంభమైంది. అంతేకాదు వయసు అయిపోయిన, గాయపడిన ఏనుగులకు రక్షణ కల్పించాలన్నది కూడా ఈ క్యాంప్ ఉద్దేశం. ఎన్నో స్వచ్ఛంద సంస్థలు ఈ సంరక్షణ కేంద్రానికి తమ వంతు సాయాన్ని అందిస్తున్నాయి. 'చూచార్ట్ కల్మపిజిత్' అనే పర్యావరణవేత్త 'మేసా ఎలిఫెంట్ క్యాంప్'ను స్థాపించాడు.



- మేసా క్యాంప్‌లో ఉండే దాదాపు ఓ పది ఏనుగులు బొమ్మలు వేయడంలో మంచి పట్టు సాధించాయి. కాన్వాసులపై అవి చకచకా బొమ్మలు గీసేస్తుంటాయ్.
- కళాకారులు వాటికి బొమ్మలు వేయడంతో శిక్షణ ఇస్తారు. వారి సూచనల ఆధారంగా కాన్వాసులపై అందమైన బొమ్మలు వేస్తుంటాయి. కొన్ని ఏనుగులు రంగుల్ని తొండంలో నింపుకుని కాన్వాస్‌పై చిమ్మేస్తాయి. అంతే ఓ 'ఆర్ట్' రెడీ అయిపోతుంది.
- అవి వేసిన చిత్రాలు దాదాపు 17 వేలు మొదలుకొని లక్ష రూపాయల వరకు ధర పలుకుతున్నాయి.
- ఏనుగులు వేసిన చిత్రాలతో అక్కడ 'ద ఎలిఫెంట్ ఆర్ట్ గ్యాలరీ'ని ఏర్పాటు చేశారు. దేశ, విదేశీ సందర్శకులను ఇవి ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి. సందర్శకులు వారికి నచ్చిన పెయింటింగ్‌లు వీటితో వేయించుకునే సదుపాయం కూడా ఉంది.
- పెయింటింగ్స్ అమ్మగా వచ్చిన డబ్బులను, ఏనుగుల సంరక్షణ కోసమే వినియోగిస్తారు.
- ప్రకృతి సిద్ధమైన రంగులను ఉపయోగిస్తారు.
- ఏనుగులకు సౌకర్యవంతంగా ఉండే బ్రష్‌లను ప్రత్యేకంగా తయారు చేశారు.
- తొమ్మిది సంవత్సరాల క్రితం చైనాకు చెందిన కళాకారుడు మొదటగా వీటికి శిక్షణ ఇచ్చారు.

'మావటి' కోర్సు

సింహాలను కూడా భయపెట్టే ఏనుగులను.. చిన్న చిన్న సైగలతోనే కంట్రోల్ చేయడమంటే మాటలా? అది 'మావటి'కి మాత్రమే సాధ్యం. ఏనుగులను ఎలా అదుపులో పెట్టుకోవాలి? ఏనుగులకు ఏ వేళల్లో ఆహారం తినిపించాలి? ఎంత వరకు తినిపించాలి? వాటితో ఎలా కమ్యూనికేట్ కావాలి? ఏనుగులను ఎలా చూసుకోవాలి? మొదలైన ఎన్నో అంశాలు తెలుసుకోవాలంటే 'మేసా క్యాంప్'లో నేర్పించే 'బేసిక్ మాహౌట్ కోర్సు'లో చేరాల్సిందే.

పదాలు గుర్తించండి



Peter Pan
Captain Hook
Never Land
Shadow
Fairy
Tinkerbell
Flying
Magic

L	Y	N	Y	L	G	H	R	T	V	Z
J	U	U	K	Q	N	Q	T	I	P	Z
C	W	V	O	W	I	H	D	N	J	R
K	A	O	P	A	Y	H	J	K	H	Z
X	W	P	D	Q	L	N	U	E	Y	O
W	A	W	T	A	F	J	Y	R	V	L
C	U	D	K	A	H	R	T	B	N	M
J	D	M	O	J	I	S	Q	E	R	D
S	T	E	M	A	G	N	V	L	M	D
H	V	W	P	V	X	R	H	L	T	W
M	A	G	I	C	R	T	U	O	X	M
A	Q	N	K	L	D	D	U	M	O	Q
O	U	N	A	P	R	E	T	E	P	K
V	N	N	E	O	B	K	C	M	P	G
L	D	A	M	H	O	X	F	E	T	E

చుక్కలు కలపండి



జంతర్‌మంతర్

1. శఆయం ▶ ....
2. రుబవు ▶ ....
3. రువుత ▶ ....

జంబ్లింగ్ వర్డ్స్

1. BWLO ▶ ....
2. HROE ▶ ....
3. SWET ▶ ....

రంగులు వేయండి



మీకు తెలుసా?

